శ్రీమద్భగవద్గీత (తెలుగు)
పంచముముద్రణము: వెల రూ. 4-0-0.
(ప్యాకింగు పోస్టేజి రూ 0-9-0)
సంస్కృతమూలము, శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావుగారు వ్రాసిన తెలుగు టీకాతాత్పర్యవిశేషార్థ వివరణములు గల 400 పుటల గ్రంథము, గీతాధ్యయనము చేయువారికి మిక్కిలి ఉపయుక్తమైనది.
మేనేజరు, ఆంధ్ర గ్రంథమాల,
7. తంబు చెట్టి వీధి - జి. టి. మదరాసు.

ఆంధ్రపత్రిక

మదరాసు రేసులు
1948—49
డిశంబరు మీటింగు
11-12-48 శనివారము.
"న్యూఎంట్ గ్రాంట్ మెమోరియల్ కప్"

The Andhra Patrika, Madras. | Regd. No. M. 1118 Vol. 35 No. 247 FRIDAY 10th DECEMBER 1948 వెల ఒకఅణా | Founder: K. Nageswara Rao

ట్రాన్స్‌జోర్డాన్ సరిహద్దునతిక్రమించినందుకు ఇస్రాయిల్ పైచర్య

నాంకింగ్‌కు ఉత్తరాన భీషణసమరం

ఒకప్రభుత్వసైన్యం పూర్తిగా విధ్వంసం

పరాజయం పొందినచో ఆత్మహత్య చేసుకొన చాంగ్‌కైషేక్ నిశ్చయం?

నాంకింగు, డిసెంబరు 8: నాంకింగు నగరానికి ఉత్తరంగా 183 మైళ్ళలో యెంగ్‌చెంగ్‌వద్ద భీషణసమరం జరుగుతున్నది. ఉభయపక్షాలలోనూ అనేకవేలమంది హతులైనట్లు వార్తలు చేరుచున్నవి. కమ్యూనిస్టు చక్రబంధంలో చిక్కుబడిన మూడు ప్రభుత్వ సైన్యాలలోనూ, ఒక సైన్యం (60 వేలమంది) పూర్తిగా విధ్వంసమైనట్లు విశ్వసనీయవర్గాలు తెలుపుచున్నవి.

నాంకింగు యుద్ధంలో పరాజయం పొందినచో చీనా అధ్యక్షుడు చాంగ్‌కైషేక్ నగరంలోని సన్‌యెట్‌సేన్ శిలాప్రతిమవద్ద ఆత్మహత్య చేసుకొనుటకు నిశ్చయించినట్లు అతడు సహచరులతో చెప్పినట్లు నేడు చీనాపత్రిక లొక వార్తను ప్రచురించినవి.

ఈవార్త నాంకింగ్‌నుండి వచ్చినట్లు హాంకాంగ్ పత్రికలు ప్రచురించినవి. చాంగ్‌కైషేక్ పతి అమెరికా వెళ్లుటకు ముందు నాంకింగ్‌ను జాగ్రత్తగా కాపాడుచూ, అవసరమైనప్పుడు అధ్యక్షుడు చాంకైషేక్‌ను రక్షించవలెనని చీనా వైమానిక దళనాయకునితో చెప్పి వెళ్ళినట్లు నాంకింగ్‌నుండి వచ్చిన వార్తను వెస్టేపా వో అను పత్రిక వ్రాసినది. చాంకైషేక్ నాంకింగ్ నగరం విడిచిపెట్ట నిరాకరించినచో బలవంతానైనా తీసుకు పోవలెనని ఆమె ఉత్తర్వు చేసినదట.

కమ్యూనిస్టుదళాల వలన విడగొట్ట బడిన వివిధ ప్రభుత్వ సైన్యాలు ఎంత పోరాడుచున్నను ఇంకనూ కలుసుకొనజాలకపోయినవి. చీనా 12 వ సైన్యంలో మిగిలిన 8 దళాలు కమ్యూనిస్టుల ప్రతిబంధకాలను అతిక్రమించి దక్షిణానికి చొచ్చుకొని వచ్చి, పెంగ్‌పూవద్ద (నాంకింగ్‌కు 110 మైళ్ల దూరంగా) ప్రభుత్వసైన్యాలతో కలిసినవి.

సూఛౌనుండి కమ్యూనిస్టుల నిర్గమనం

గతవారం ఆక్రమించుకొన్న సూఛౌనగరాన్ని కమ్యూనిస్టులు తిరిగి యిప్పుడు ఖాళీచేసి వెళ్లిపోయినట్లు షాంఘైలో స్థిరపడినవార్తలు చేరినవి. ప్రభుత్వసైన్యాలుతిరిగి విమానముల ద్వారా సూఛౌనగరంలో ప్రవేశించడానికి యత్నించుచున్నారని కూడా తెలియుచున్నది.

సూఛౌనగరాన్ని ఖాళీచేసిన మూడు ప్రభుత్వసైన్యాలు పెంగ్‌పూవద్ద కమ్యూనిస్టు చక్రబంధంనుంచి ఇంకా విడిపడలేదు. వానిని విడిపించుటకు పంపబడిన సైన్యాలు ఇంకనూ కమ్యూనిస్టు శ్రేణులను ఛేదించజాలకున్నవి.

[5 పేజి చూడుడు]

ఫ్రెంచి ఇండియా భవిష్యత్తు

పారిస్‌లో చర్చలకు బారన్ ప్రయాణం

బొంబాయి, డిసెంబర్ 8: ఫ్రెంచి ప్రభుత్వంతో సంప్రదించుటకై పారిస్ వెడుతున్న ఫ్రెంచి ఇండియా గవర్నరు బారన్ పేడిక్కడ ఎస్పానియోలెడ్ ప్రెస్ విలేఖరితో మాట్లాడుతూ "ఫ్రెంచి ఇండియాలో ఫ్రెంచివిధానంలో మార్పురావలసిఉంటే ఆ మార్పులను ఫ్రెంచి ప్రభుత్వమే చేస్తుంది" అని అన్నాడు. ఫ్రెంచి ఇండియా పరిస్థితులు శాంతియుతంగానూ, సంతృప్తికరంగానూ ఉన్నవని ఆయన తెలియజేసెను. ఫ్రెంచి ఇండియా భవిష్యత్తునుగురించి ఫ్రెంచి ప్రభుత్వంతో చర్చించటానికి తరుచూ వెళ్లినట్లే ఇప్పుడూ వెళ్లుతున్నానని, బహుశా 4 వారాలలో తిరిగి రాగలనని ఆయన తెలియజేసెను.

"ఫ్రెంచి ఇండియాలో ప్రస్తుతంఉన్న ఇబ్బందులను పరిష్కరించుటకై మీరు ఫ్రెంచి ప్రభుత్వానికి ఏమైనా ప్రతిపాదించబోతున్నారా" అని అడ్డగా, మార్పులను ప్రతిపాదించుటకు ఫ్రెంచి ప్రభుత్వం సూచించినది. అయిన సమాధానమిచ్చెను.

"ఫ్రెంచి ఇండియా భవిష్యత్తుపై జనవాక్యమును జరుపు విషయమూనూ, తేదీ మాత్రం నిర్ణయించవలసి యున్నది. మునిసిపల్ కార్పొరేషన్ నిర్ణయించవలసి ఇండియాకూ, ఫ్రెంచి ప్రభుత్వాలు అంగీకరించినట్లుగా, ఈ సమస్యకు జనవాక్య నిర్ణయమే తుది పరిష్కారం. ఇందులో ఏమైనా మార్పులు జరగవలసిఉంటే, అవి ఉభయదేశాల మధ్యనూ సంప్రదింపులద్వారా జరగవలసి యున్నవి" అని ఆయన చెప్పినట్లు తెలియజేసెను.

చంద్రనగర్ (కలకత్తా సమీపంలో ఫ్రెంచి పట్టణం) వాస్తవ్యుల ప్రతినిధులు ఈ విషయమై భారత ప్రభుత్వాన్ని కలుసుకొన్నప్పుడు విషయమై ఆయన ప్రస్తావిస్తూ, 'ఫ్రెంచి ఇండియా భవిష్యత్తును జనవాక్యం ద్వారానే నిర్ణయించవలెనన్న వెనుకటి అభిప్రాయాన్ని భారతప్రభుత్వం మార్చుకోలేదని తెలియచ్చినది." అని చెప్పెను.

ప్రయాణోద్దేశ్యం

పుదుచ్చేరి, డిసెంబర్ 7: "ఫ్రెంచి ఇండియా సోషలిస్టు నాయకుడు ఎవ్వరడగూ కాకుండా ఇప్పుడు పారిస్‌లో ఉన్నందుచేత ఆ అవకాశాన్ని వినియోగించుకొనుటకై గవర్నర్ బారన్ పారిస్‌కు వెళ్లెను" అని బారన్ ఆంతరంగిక కార్యదర్శి, ఫ్రెంచి ఇండియా ప్రచారసంస్థ అధిపతి అయిన ఎంగెంగిర్ నేడు పత్రికా విలేఖరులకు తెలియజేసెను.

హోహోలో అరెస్టులు

కాలికట్, డిసెంబర్ 8: మాహేలో ఫ్రెంచిప్రభుత్వం అరెస్టులను, సోదాలను సాగిస్తున్నట్లు వార్తలు వస్తున్నవి. మహాజన సభ్యుడొకడూ, సోషలిస్టుపార్టీ సభ్యుడొకడూ అరెస్టు అయినట్లు తెలుస్తున్నది.

భారతదేశంతో స్విట్జర్లండు మైత్రి బంధం

స్విస్ పార్లమెంటు ఆమోదం

లండన్, డిసెంబర్ 8: భారతదేశంతో మైత్రికై ఒక బడంబడికను చేసుకొనుటకు ఫెడరల్ కౌన్సిల్‌ను అనుమతించుచూ నేడు స్విట్జర్లండ్ పార్లమెంట్ తీర్మానించినదని స్విస్ రేడియో ప్రకటించినది.

దక్షిణాఫ్రికా ప్రధాని డాక్టర్ మలాన్ రాజీనామా ఇవ్వకతప్పదు

ఆఫ్రికానర్ పక్షంతో రాజీ కుదరనందువల్ల మంత్రివర్గంలో ప్రతిష్టంభన

జొహాన్స్‌బర్గ్, డిసెంబరు 8: వచ్చేమాసంలో దక్షిణాఫ్రికా పార్లమెంటు సమావేశమైనప్పుడు ప్రస్తుత ప్రధాన మంత్రి డా॥ డేనియల్ మలాన్‌చే బలాత్కారంగా రాజీనామా చేయించబడునని, అప్పుడు యునైటెడ్‌పార్టీ నాయకుడు జనరల్ జాన్‌స్మట్సును తిరిగి మంత్రివర్గ మేర్పరుపవలసినదిగా గవర్నరు - జనరల్ ఆహ్వానించుననీ ప్రిటోరియాలో వందతులు వ్యాపించుచున్నట్లు "రాండ్ డెయిలీ మెయిల్" పత్రిక రాజకీయ విలేఖరి తెలుపుచున్నాడు.

జనవరి 12 వ తేదీన మంత్రివర్గము కేప్‌టౌనులో సమావేశమైనప్పుడు రాజకీయ వైషమ్యాలు రెచ్చి, యూనియన్ రాజ్యాంగంలోని కొన్ని కొన్ని క్లాజులపై తీవ్ర వాదోపవాదములు జరుగునట.

ఈ క్లాజులలో యూరపియన్ భాషా విషయమై కొన్ని హక్కులు, రంగు జాతులవారికి, ఆఫ్రికనులకు వోటింగు హక్కులు మార్చవలెనంటే ఉభయ శాసనసభలలోనూ మూడింట రెండు వంతుల మెజారిటీ రావలెను.

జనరల్ స్మట్సు స్వయముగా నూతన మంత్రివర్గము నేర్పరచుట కిష్టపడనీ, ఆఫ్రికనర్ పార్టీ నాయకుడు, ప్రస్తుతం ఆర్థికమంత్రి అయిన నూటెంగా మంత్రివర్గ నాయకుడగుననీ, స్మట్సుకూడా అందులో ఒకడుగా చేరుననీ, కూడా ఊహాగానము చేయబడుచున్నది.

అంతర్జాతీయ కార్మికసంస్థ అధ్యక్షతకు భారతీయుడు

జెనీవా, డిసెంబరు 8: భారత ప్రభుత్వ కార్మిక శాఖా కార్యదర్శి శ్యామల్ థారీలాల్‌గారు నేడు అంతర్జాతీయ కార్మికసంస్థ కార్యవర్గమునకు అధ్యక్షుడుగా ఎన్నుకోబడెను. ఈయన పదవి ఒక సం॥ వరకు ఉండును. ఈయనకు ముందు పెరూ ప్రతినిధి డా॥ ఆల్వరాడో ఈపదవిలో ఉండెను.

బ్రిటిష్ ప్రతినిధి హెచ్చరిక

పశ్చిమ యూరప్ రాజ్యాలనుండి యూదులకు ఆయుధాల సప్లయి

లండను, డిసెంబరు 9: ట్రాన్స్‌జోర్డన్ సరిహద్దు నతిక్రమించి ఇస్రాయిలీ సైన్యములు రెండుసార్లు జరిపిన యుద్ధచర్యలవలన, బ్రిటిషు ట్రాన్స్ జోర్డన్ పరస్పరరక్షణ సంధిప్రకారము, తాము ఇస్రాయిల్‌పై కఠిన చర్యలకు పూనుకోవలసి వచ్చునని బ్రిటిషు ప్రతినిధి హెచ్చరించినట్లే నేడు భద్రతామండలివారి ఆంక్షల సంఘంలో హెచ్చరించెను.

కామన్వెల్తులో సహకారం

కన్సర్వేటివ్ ప్రముఖుని సూచన

లండన్, డిసెంబర్ 8: కామన్వెల్తు దేశాలమధ్య అన్యోన్యతను అభివృద్ధి చేయుటకై ఒక బ్రిటిష్ కన్సర్వేటివ్ నాయకుడు నేడొక పథకమును సూచించెనని తెలియుచున్నది. కామన్వెల్తు దేశాల వివాదాలన్నిటినీ పరిష్కరించుటకు శాశ్వత విచారణ సంఘము నొకదాని నియమించవలెనన్న సూచన ఈ పథకములో ముఖ్యమైనది.

ఈ పథకములో ఈ క్రింది మూడు అంశములు చెప్పతగినవి:

ప్రతి అధినివేశములోనూ కామన్వెల్తు సంబంధబాంధవ్యాలను చూచుటకై ప్రత్యేకముగా ఒక మంత్రిని నియమించవలెను. ఈ కామన్వెల్తు సంబంధాలమంత్రి లందరూ పరస్పరం సంప్రదించుకుంటూ ఉండవలెను.

కామన్వెల్తుఅంతటికీరలిపిఒకప్రత్యేక కార్యనిర్వాహక శాఖను ఏర్పరచవలెను. ఈ శాఖ ప్రతినిధులు ప్రతి అధినివేశ రాజధానిలోనూ ఉండవలెను.

కామన్వెల్తు దేశాలమధ్య వచ్చే తగాదాలను పరిష్కరించుటకు ఒక శాశ్వత విచారణ సంఘమును నెలకొల్పవలెను. కామన్వెల్తు దేశాల తగాదాలన్నీ ఈ సంఘమునకు ఉదహరించవలెను.

కన్సర్వేటివ్‌పార్టీ కామన్వెల్తు వ్యవహారాలపట్ల తమ వైఖరిని నిర్దేశిస్తూ త్వరలోనే ఒక ప్రణాళిక ప్రకటించనున్నది. ఆ ప్రణాళికలో ఈ పథకంకూడా చేరవచ్చునని రాజకీయవర్గాలు అభిప్రాయపడుకున్నారు.

డెడ్సీనుండి దక్షిణముగా అకాబా అఖాతము వైపుకు యూదులు పురోగమించుచున్నట్లు తమకు తెలిసినదనీ, ఆ ప్రదేశములో ఐక్యరాజ్య పరిశీలకులు లేనిచో వారిని పంపవలసినదనీ కూడా అతడన్నాడు.

ఈ సంగతి తమకు తెలియదనీ, ఆ ప్రదేశములో పరిశీలకులున్నారో లేరో కూడా తమకు తెలియదనీ పాలస్తీనా తాత్కాలిక మధ్యవర్తి డా॥ రాల్ఫ్ బంచ్ బ్రిటిష్ హెచ్చరికకు సమాధానమిచ్చెను. దక్షిణ పాలస్తీనాలోని నీగెవ్ ఎడారిలో 48 గంటలలోగా భద్రతామండలి సూచించిన సంధిమరతులకు యూదు, ఈజిప్షియన్ సేనలు ఒడంబడవలెనని తాను ఆదేశించినట్లు, వారు తన ఆదేశమును తిరస్క

(5-వ పేజీ చూడుడు)

మార్చి 30 న బర్మాలో ఎన్నికలు

రంగూన్, డిసెంబరు 8: 'స్వతంత్ర బర్మా ప్రభుత్వ ఎన్నికలు 1949 సం॥మార్చి 30 తేదీన ప్రారంభమగును. 8 లేక పోలింగ్ స్టేషన్లలో ఒకకోటి 10 లక్షలమంది వోటు చేయుదురని అనుకొనుచున్నారు. ఎన్నికలు స్వేచ్ఛగా నిర్నిరోధముగా జరుగుటకు ప్రభుత్వమువారు అన్నిచర్యలు గైకొనుచున్నారు. 18 ఏండ్లకు పైబడిన బర్మా పౌరులందరు ఈ ఎన్నికలలో వోటుచేయవచ్చును. బర్మా రాజ్యాంగ విధానము ననుసరించి బౌద్ధమత గురువులు వోటుచేయవీలులేదు' తెని బర్మా ఎలెక్షన్ కమిషనరు నేడు చెప్పెను. బౌద్ధగురువులు బర్మాలో ఒక లక్షమంది యున్నారని ఆయన చెప్పుచు వీరు అభ్యర్థులుగ నిలుచుచో భక్తిగల బౌద్ధులందరు వారికే వోటు చేయుదురనెను. ఈ మతగురువులు రాజకీయములలో పాల్గొనగూడదనెను. అ. ప్రె.

దక్షిణ కొరియా ప్రభుత్వానికి ఐక్యరాజ్య సమితి రాజకీయసంఘ ఆమోదం

కొత్త కమిషన్ నియమించి దేశ ఐక్యతకు కృషి చేయవలెనని నిర్ణయం

పారిస్, డిసెంబరు 8: అమెరికన్ సైన్యాల ఆక్రమణలో ఉన్న దక్షిణకొరియాలో కొత్తగస్థాపించబడిన ప్రభుత్వాన్ని గుర్తించుటకు ఐక్యరాజ్య సమితి రాజకీయ సంఘం తీర్మానించింది.

అమెరికన్ రష్యన్ సైన్యాలు వీలైనంత త్వరలో దేశమును విడిచిపోవలెనని సూచించుచూ, పర్యవేక్షణ నిమిత్తం, దేశ ఐక్యతను సాధించు నిమిత్తం కొత్త ఐక్యరాజ్యసమితి కమిషన్‌ను నియమించుటకు కూడా తీర్మానించినది. ఈ తీర్మానమును ప్రతిపాదించినది అమెరికా, ఆస్ట్రేలియా, చీనాదేశ ప్రతినిధులు.

తీర్మానముపై తీవ్రచర్చ అనంతరం 41 మంది అనుకూలముగనూ, 6 గురు ప్రతికూలముగాగూ (రష్యన్‌వర్గం) వోటుచేసిరి. ఇద్దరు ప్రతినిధులు తటస్థముగా నుండిరి.

రష్యన్ ప్రతినిధి జాకబ్ మాలిక్ తీర్మానమును ప్రతిఘటించుచూ ఐక్యరాజ్య సమితి కమిషన్ చర్చలను తీవ్రముగా నిరసించినాడు. కొరియాను శాశ్వతంగా విభజించుటకు ఈ కమిషన్ కృషిచేసినదని నిందించుచూ కమిషన్‌ను రద్దుపరచవలెనని చెప్పినాడు. దక్షిణ కొరియాలో కీలుబొమ్మ ప్రభుత్వమును స్థాపించుటలో అమెరికన్లకు తోడ్పడి ఈ కమిషన్ కొరియాకు ద్రోహంచేసిందని నిందించినాడు.

ఐక్యరాజ్యసమితి రాజకీయ సంఘమునకు కొరియా సమస్యను చర్చించు అధికారము లేదనీ, ఈ తీర్మానము అక్రమమైనదికాదనీ చెప్పినాడు. అమెరికన్ సైన్యాలు చిరకాలం దక్షిణకొరియా నాక్రమించుకొనవలెనను దురుద్దేశముతో ఈ ప్రభుత్వమును స్థాపించినట్లు చెప్పినాడు.

ఈ కమిషన్ దక్షిణ కొరియాలో ఎన్నికలను పర్యవేక్షించుటకు నియమింపబడినది. ఉత్తర కొరియాకు రాకూడదని రష్యన్ సైనికాధికారులు కమిషన్‌ను నిషేధించినారు.

దక్షిణ కొరియాలో స్థాపించబడిన ప్రభుత్వములో జపాన్‌తోనూ అమెరికాతోనూ కుట్రచేసిన ద్రోహులున్నారని జాకబ్ మాలిక్ నిరసించినాడు. ఈ ప్రభుత్వమును కొరియాప్రజలు ఆమోదించుట లేదనినాడు. ఇక్కడపోలీసు యంత్రాంగ పీడిత పరిపాలనలో ప్రజలు ఎన్నికలలో సరిగా పాల్గొనజాలక పోయినారు.

అమెరికన్ సైన్యాలు ఫలానతేదీలోగా దేశము విడిచిపోవలెనని ఈ తీర్మానములో ఎందుకు నిర్ణయించలేదు? అమెరికన్లు పైకి ఒకటి చెప్పి క్రియలో విరుద్ధముగా వర్తించుచున్నారు. తీర్మానములో సైన్యాలు విడిచిపోవలెనని సూచించి, నిత్యము తమసైన్యాలు అక్కడనే నిలువరించుకొనుటకు దక్షిణ కొరియా కీలుబొమ్మప్రభుత్వముతో ఏర్పాటు చేసుకున్నారు. వారిప్పుడు దేశమును విడిచిపోదలచలేదు. తమచర్యలను ప్రపంచదృష్టిలో సమర్థించుకొనుటకు మాత్రమే ఈ తీర్మానమును ప్రతిపాదించినారు. ఈ తీర్మానం ఐక్యరాజ్యసమితి సూత్రములకే విరుద్ధముగా నున్నది. కమ్యూనిస్టు వ్యాప్తిపేరు చెప్పి కొరియాలోనే గాక గ్రీస్, ఇండోనీషియాలలో ఇట్టి ద్రోహకార్యములే చేయుచున్నారని మాలిక్ చెప్పినాడు.

కొనియాలో అమెరికా అవలంబించిన విధానం అమెరికా విదేశాంగ వ్యవహార చరిత్రలో కెల్ల దోషపూరిత మైనదని మాస్కో రేడియో వ్యాఖ్యాత నేడు చెప్పినాడు.

ఇటాలియన్ వలసలగురించిన చర్చ ప్రారంభించవలెనని రష్యా బ్రిటన్‌లు చేసిన ప్రతిపాదన నేడు ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశం నిరాకరించినది. అందువలన ఈవిషయమై చర్చ ఏప్రిల్ 1 న ప్రారంభమయ్యే అర్ధసంవత్సర సమావేశంలో రాగలదు.

రష్యా బ్రిటన్ల ప్రతిపాదనను అమెరికా ఖండాలలోని దేశాలు ప్రతిఘటించినది. ప్రతిపాదనకు ప్రతికూలంగా 31 ఓట్లు, అనుకూలముగా 11 ఓట్లు వేయబడినవి. తొమ్మిదిమంది తటస్థముగా నుండిరి.

పోటీ కాంగ్రెసుతో సంబంధం కలవారందరినీ సంస్థాన కాంగ్రెసునుండి తొలగించుటకు కార్యవర్గ నిర్ణయం

హైదరాబాద్, డిసెంబరు 9: సంస్థానకాంగ్రెస్ కార్యవర్గంవారు నిన్న ఉదయం స్వామి రామానందతీర్థగారి అధ్యక్షతను తిరిగి సమావేశమై సంఘ విషయములనుగురించిన చర్చలను కొనసాగించిరి. సంస్థానకాంగ్రెస్ సుశిక్షణయుతమైన సంస్థగామండవలెనని, కాంగ్రెస్ పోటీ సంఘంతో సంబంధం ఉన్నవారినందరినీ సంస్థాన కాంగ్రెసునుండి తొలగించుటకు నిర్ణయం చేయబడెను. సంస్థానంలోగల మొత్తం 17 జిల్లాలలోను 13 జిల్లాలు అధికార సంస్థానకాంగ్రెస్ ఆధ్వర్యకింద ఉన్నవని సంఘప్రతినిధి ఒకడు చెప్పెను. మిగిలిన నాలుగు జిల్లాలలోను తమకు 50% బలముగాని లేక అధ్యక్షుడుగాని కార్యదర్శిగాని తమపక్షమున ఉండుటగాని ఉన్నదనికూడ అతడు చెప్పెను. ఈనాలుగు జిల్లాలు మహబూబ్‌నగర్, నిజామాబాద్, అత్రాఫ్‌బల్దా, మెదక్ జిల్లాలు. సంస్థానకాంగ్రెసు త్వరలో అన్నితాలూకా కేంద్రములలోను ప్రాథమికసభ్యులను చేర్పించు కార్యాలయములను నెలకొల్పుననీ, సభ్యులనుచేర్పించు ఉద్యోగులనుకూడ నియమించుననీ, అతడు చెప్పెను.

పోరాటకాలంలో లాయకాలీ మంత్రివర్గంతో రాజీకిప్రయత్నించినారను ఆరోపణపై సంస్థానకాంగ్రెసు కార్యాచరణ సంఘంచే సస్పెండుచేయబడిన నలుగురు కాంగ్రెస్‌వాదుల విషయమునుగురించి కార్యవర్గం ఒకటి రెండు రోజులలో తన నిర్ణయమును ప్రకటించునని తెలియుచున్నది. ఈ నలుగురిలోను కాంగ్రెస్ పోటీ సంఘ కార్యదర్శి బి. రామకృష్ణరావు, కార్యవర్గసభ్యుడు కాశీనాథరావు వైద్యా కూడ ఉన్నారు.

దక్షిణాఫ్రికా ప్రధాని డాక్టర్ మలాన్ రాజీనామా ఇవ్వకతప్పదు

ఆఫ్రికానర్ పక్షంతో రాజీ కుదరనందువల్ల మంత్రివర్గంలో ప్రతిష్టంభన

జొహాన్స్‌బర్గ్, డిసెంబరు 8: వచ్చేమాసంలో దక్షిణాఫ్రికా పార్లమెంటు సమావేశమైనప్పుడు ప్రస్తుత ప్రధాన మంత్రి డా॥ డేనియల్ మలాన్‌చే బలాత్కారంగా రాజీనామా చేయించబడునని, అప్పుడు యునైటెడ్‌పార్టీ నాయకుడు జనరల్ జాన్‌స్మట్సును తిరిగి మంత్రివర్గ మేర్పరుపవలసినదిగా గవర్నరు - జనరల్ ఆహ్వానించుననీ ప్రిటోరియాలో వందతులు వ్యాపించుచున్నట్లు "రాండ్ డెయిలీ మెయిల్" పత్రిక రాజకీయ విలేఖరి తెలుపుచున్నాడు.

జనవరి 12 వ తేదీన మంత్రివర్గము కేప్‌టౌనులో సమావేశమైనప్పుడు రాజకీయ వైషమ్యాలు రెచ్చి, యూనియన్ రాజ్యాంగంలోని కొన్ని కొన్ని క్లాజులపై తీవ్ర వాదోపవాదములు జరుగునట.

ఈ క్లాజులలో యూరపియన్ భాషా విషయమై కొన్ని హక్కులు, రంగు జాతులవారికి, ఆఫ్రికనులకు వోటింగు హక్కులు దృఢతరము చేయబడియున్నవి. ఈ హక్కులను మార్చవలెనంటే ఉభయ శాసనసభలలోనూ మూడింట రెండు వంతుల మెజారిటీ రావలెను.

జనరల్ స్మట్సు స్వయముగా నూతన మంత్రివర్గము నేర్పరచుట కిష్టపడనీ, ఆఫ్రికనర్ పార్టీ నాయకుడు, ప్రస్తుతం ఆర్థికమంత్రి అయిన నూటెంగా మంత్రివర్గ నాయకుడగుననీ, స్మట్సుకూడా అందులో ఒకడుగా చేరుననీ, కూడా ఊహాగానము చేయబడుచున్నది.

వచ్చే సం॥ లో 30 లక్షలటన్నుల ఆహారధాన్యాల కొరత

ఫిబ్రవరి ఆఖరుకు అన్నిపట్నాల్లో రేషనింగు

న్యూఢిల్లీ, డిసెంబర్ 8: 1949 సం॥ లో 20 లక్షలటన్నుల బియ్యము, 10 లక్షలటన్నుల ఇతరధాన్యాలు కొరత కాగలవని అధికార అంచనాలు తెలుపుతున్నందువల్ల, ఫిబ్రవరి నెలాఖరుకల్లా ఆహారధాన్యంపై పూర్తికంట్రోలు, దేశంలోని పట్టణాలలో రేషనింగును ప్రవేశపెట్టుటకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తున్నది. పట్టణాలలో రేషనింగుపెడితే అది 7 కోట్లమంది ప్రజలకు అన్వయించగలదు. గ్రామప్రాంతాల్లో అమలు జరపవలసిన ఆహారకంట్రోలు, రేషనింగులను రాష్ట్రప్రభుత్వాలే నిర్ణయించగలవు.

ప్రస్తుతపు ఏర్పాటుప్రకారం చెన్నరాష్ట్రంలో డిసెంబర్ రేషనింగు, కంట్రోలు ఏర్పాటు పూర్తికాగలదు. బొంబాయి, బీహారురాష్ట్రాలు ఫిబ్రవరి చివరకు, పంజాబ్, బెంగాల్, అస్సాంలు ఆ తరువాతనూ తమ ఏర్పాట్లు పూర్తి చేయగలవు.

దిగుమతులలో లోటు

ఈ ఏడాదిలో ఇండియా 8,85,000 టన్నుల బియ్యాన్ని దిగుమతిచేసినది కాని వచ్చే సం॥ ఈ దిగుమతులు తగ్గిపోగలవని తెలుస్తున్నది. దీనికికారణం బర్మాలో ఉన్న విపరీత రాజకీయ ఆర్థికపరిస్థితులు. ప్రపంచ ఆహార వ్యవసాయసంస్థ ఇండియాకు ఇవ్వనున్న అత్యావసర కోటా త్వరలోనే ప్రకటించబడును. లభించినవాటిని పొదుపుగానూ, సక్రమంగానూ పంపకం చేయుటకై, కేంద్రం రాష్ట్రాలకి చెప్పే కోటాలు, వాటి అవసరాలను, సికరణలను పరిశీలించి ఏ నెలకోటా ఆ నెల ఇవ్వబడుతుంది. 1949 జనవరిలో రాష్ట్రాల కన్నిటికికలిపి 3,81,000 టన్నులను కేంద్ర ప్రభుత్వం ఇస్తుంది. ఇందులో 92 వేల టన్నులు బొంబాయి రాష్ట్రానికి, 18 వేల టన్నులు చెన్నరాష్ట్రానికీ ప్రత్యేకింపబడినవి.

కడచిన నవంబర్‌లో 2,23,750 టన్ను

(5-వ పేజి చూడుడు)

ఉబ్బసము

జర్మన్ కెమిస్టు
డాక్టర్ కే. గోల్డ్‌స్టీన్‌చే తయారైన
పల్మోడాల్ విత్ ఎఫిడ్రిన్

ఉబ్బసమునకు దివ్యౌషధము. రెండు చంచాల మందును సేవించిన వెంటనే ఆయాసము ఉపశమించును. అన్ని మందుషాపులలోను దొరుకును.
6 బొన్సుల సీసా 1-8 రు. 3-12-0.
ది చెజర్లా కమ్యూనియల్ కార్పొరేషన్, సూర్యారావుపేట - చెజర్లా. (సోల్ ఏజంట్లు).

మీ బిడ్డ జబ్బుగానుండి అవస్థపడు చున్నయెడల బి. సి. పి. డబ్లియు.
గ్రైప్ మిక్శ్చర్

దివ్యంగా పనిచేయును.
అజీర్ణము, పిత్తము, బంక విరేచనములు, పండ్లువచ్చుకాలమున సాధారణముగ కలుగు జబ్బులు వగయిరా లన్నిటిని కుదుర్చును.
BENGAL CHEMICAL
Calcutta :: Bombay
ఏజంట్లు: ఎన్. దేవాయి గౌండర్ అండ్ కో.
41, బందరువీధి. మద్రాసు.

మీ లివరునందలి పిత్తమును ప్రకోపింప చెయ్యండి —

అనవసరం కాంపౌండ్ వాడకుండా చెయ్యండి— అప్పుడు మీరు ఉదయాన వక్కటించి అతి ఉత్సాహంగా దుముకుంటూ లేస్తారు.

ప్రతిదినం మీలివరు 24 బొన్సుల పిత్తరసాన్ని పేగులలోకి పంపుతూఉండాలి. ఈపిత్తం సరాళంగా ప్రవహించకపోతే మీఆహారం జీర్ణంకాకపోవచ్చు అది పేగులలోనే పులిసి పాడయిపోవచ్చు. అప్పుడు వాళ్ళతో మీపొట్ట ఉబ్బరిస్తుంది. మీకు మంద్రం ఏర్పడుతుంది. చికాకుగా, విరక్తోత్సాహంగా ఉంటుంది.

ఈ24 బొన్సుల పిత్తరసాన్ని పేగులలోకి సరాళంగా పంపేందుకు, మీకు చురుకుతనం కలిగించేందుకు చిరకాలంగాఉన్న ఈకార్టర్సు లిటిల్ లివర్ మాత్రలు ఉపకరిస్తవి. సేరోక్ ప్యాకేజి కొనండి. సేవించవలసిన విధంగా సేవించండి.

ఎత్తం సరాళంగా ప్రవహించ జేసేందుకు పసుపైనది. కార్టర్సు లిటిల్ లివరు మాత్రలనే అడగండి.

1-11

WESTERN PLAYING CARD COMPANY INDIA
BOMBAY No 4

THE TRUST

మీరు విధిగా నెరవేర్చవలసిన బాధ్యత

న్యూ ఏషియాటిక్
ఇన్‌స్యూరెన్సు కంపెనీ లిమిటెడ్.
జీవిత, అగ్ని, నౌకా, ప్రమాద, దొంగ, విమాన, ప్రయాణీకుల, మోటారుబండ్ల మూడవపార్టీ ప్రమాదముల కాలంలో బీమా చేయబడును
హెడ్ఆఫీసు: న్యూఏషియాటిక్ బిల్డింగ్, కనాట్‌సర్కస్, న్యూఢిల్లీ. మద్రాసు బ్రాంచి: 289, లింగిచెట్టివీధి, జి. టి, మద్రాసు, కాలికట్ బ్రాంచి: రాజాఆఫీసు కాంపౌండ్, హజూరురోడు, కాలికట్ (మలబార్) ఆంధ్రబ్రాంచి: గాంధినగర్, విజయవాడ, తిరువిశాపల్లి. చిన్నశ్రద్ధైవీధి, తెప్పకులంపోస్టు.

కాంగ్రెస్ వాదులలో అవినీతి

ప్రజల బాధ్యత: చేగిరెడ్డి బాలిరెడ్డిగారి ప్రసంగం

కంభం, డిసెంబరు 7: కంభం ఉత్పత్తి దారుల, వినియోగదార్ల, వ్యాపారుల మహాసభ రాష్ట్ర రైతుకాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ చేగిరెడ్డి బాలిరెడ్డిగారి అధ్యక్షతను మొన్న జరిగెను. తాలూకా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎం. వి. ఎస్. గుప్తగారు ప్రారంభించుచు, కంట్రోళ్లవలన స్వేచ్ఛా వ్యాపారం నశించినదనియు, పలుకుబడి గలిగి, లంచాలు పెట్టగల ఏ కొద్దిమందికో లైసెన్సులు ఇవ్వటంమూలాన అనేకమంది వ్యాపారులు నిరుద్యోగులు కావలసి వచ్చినదనియు, ప్రజాభిప్రాయాన్ని గమనించి ప్రభుత్వం తమ ధోరణిని మార్చుకోవలెననియు చెప్పిరి. అనంతరం చేగిరెడ్డి బాలిరెడ్డిగారు యిట్లు ప్రసంగించిరి.

"లంచగొండితనం, బ్లాకుమార్కెటు, అవినీతి ప్రభుత్వోద్యోగులలోను, వ్యాపారులలోను ప్రబలిపోయినదని యిప్పటివరకు మనం నిందించుచు వచ్చినాము. వీరందరి కంటె కొంతమంది కాంగ్రెస్‌వాదులు, శాసనసభ్యులు నైతికపతనం చెందినారని చెప్పుటకు విచారంగా నున్నది. వీరు ప్రజలందరికీ ఆదర్శంగా జీవించుచూ ప్రజాసేవయే పరమధర్మంగా పెట్టుకొనుటకు మారుగా, తమ పలుకుబడినీ మంత్రులవద్ద తమకుగల చనువునూ ఉపయోగించి లాభాలు గడించుటకు సర్వవిధములా ప్రయత్నించుచున్నారు. లైసెన్సులను, పర్మిట్లను తమకు తమ బంధువులకు యిప్పించుకొనుచున్నారు. బస్సుపర్మిట్లను సంపాదించి, యితరులచే పెట్టుబడి పెట్టించి అన్యాయంగా లంచాలు, లాభాలు గుంజుచున్నారు. సిమెంటుబస్తాలను వేలకొలది తెప్పించి బ్లాకుమార్కెటులో అమ్మి వేలకొలది లాభాలను పొందుచున్నారు. ఈ విధంగా ఎక్కడచూసినా, అవినీతి నైతికపతనమే కనుపించుచున్నది. ఈపరిస్థితులలో ప్రజలే ముందుకువచ్చి, కాంగ్రెస్ సంస్థను యిటువంటి కాంగ్రెసువాదులనుండి రక్షించు బాధ్యతను వహించవలెను. లేకపోయినచో దేశమునకే ముప్పువాటిల్లగలదు. కాంగ్రెసు నశించినచో దేశమే నశించగలదు." మరికొందరు ప్రసంగించిన తర్వాత సభముగిసెను.

నాటకకళాపరిషత్ కార్యవర్గసమావేశం

ఏలూరు, డిసెంబరు 6: ఆంధ్రనాటక కళాపరిషత్కార్యవర్గం నిన్న నిచ్చట ఉయ్యూరు కుమారరాజాగారి అధ్యక్షతను సమావేశమై, ఈసారి మహాసభలలో వట్టం శ్యామారావు, సి. ఎస్. నటేశం, పారుపల్లి సుబ్బారావు, అడ్డంకి శ్రీరామ్మూర్తి, వల్లాది గోవిందశాస్త్రి, జె. వి. రావు, టి. రామానుజులు, రాజేశ్వరి గార్లను సన్మానించుటకు తీర్మానించిరి. ప్రదర్శనముల పోటీలకువచ్చిన నాటకములు, నాటికలలోగల ఆక్షేపణీయాంశముల విషయమై గడువులోపల సమాధానములు పంపని కొన్ని సమాజములను రద్దుచేయుచు ఒక తీర్మానం చేసిరి. కార్యవర్గ సమావేశం మరల ఈ నెల 19 న ఇచ్చటనే జరుపుటకుకూడా తీర్మానించిరి.

మదనపల్లితాలూకా వలసపల్లి గ్రామములో, పి. నారాయణరెడ్డిగారు వయోజనులకు పాఠశాల ప్రారంభించిరి. కె. నరసింహారెడ్డిగారు అధ్యక్షతవహించిరి. సి. దాస్‌గారు, నరసింహయ్యగార్లు ప్రతిమానవుడు విద్యనేర్చుట అత్యావశ్యకమని ఉపన్యసించిరి. చెంగారెడ్డిగారి వందనములతో సభముగిసెను.

అరిసా సుందరరాజన్ అరెస్టు

నెల్లూరు, డిసెంబరు 6: 8 నెలలనుంచి అనుపడకుండా దాగియున్న అరిసా సుందరరాజన్ అనే కమ్యూనిస్టు వాసిలిగ్రామంలో తన బావమరిది దాపూరు దశరథ రామయ్యగారి యింట్లో ఉండగా, నెల్లూరు సర్కిలు ఇన్‌స్పెక్టరు బి. శ్రీనివాసరావు యితర పోలీసు ఉద్యోగులతో పోయినిన్న రాత్రి అరెస్టుచేసి నెల్లూరుతీసుకొనివచ్చిరి సుందరరాజన్‌గారిని రాజమహేంద్రవరం సెంట్రల్ జైలుకు డిటెన్యూగా పంపిరి.

గాంధి స్మారకనిధికి జగ్గయ్యపేట పంచాయతీబోర్డు విరాళం

జగ్గయ్యపేట, డిసెంబరు 7: స్థానిక పంచాయతీబోర్డువారు నవంబరు 30 న నూరుగుండ్ల లక్ష్మీకాంతరావుగారి అధ్యక్షతను సమావేశమై గాంధీ స్మారకనిధికి రు 516 లను విరాళమిచ్చుటకు నిశ్చయించిరి.

గౌరీ గ్రంథాలయ వార్షికోత్సవం

అనకాపల్లి, డిసెంబరు 6: స్థానిక గౌరీ గ్రంథాలయ వార్షికోత్సవము శ్రీ జి. జాషువకవిగారి అధ్యక్షతను జరిగెను. గోపరాజు రామచంద్రరావుగారు "హెచ్చు తక్కువలు" అను విషయంపై ప్రసంగించిరి. 'రామరాజ్యం' అను విషయాన్ని గురించి కేశిరాజు నరసింహశాస్త్రిగారు ప్రసంగించిరి. వినోదములు, కవిసమ్మేళనం జరిగెను.

ఇతర పక్షములకు సోషలిస్టులకుగల తేడా

కె. బి. మీనన్‌గారి ఉపన్యాసం

అనంతపురం, డిసెంబరు 6: ఇతరపక్షములకు తమ పక్షమునకు ఆశయ కార్యక్రమములలోగల తేడాను వివరించుచు, అఖిలభారత సోషలిస్టుపార్టీ సంయుక్త కార్యదర్శి కె. బి. మీనన్‌గారు నిన్న నిచ్చట జరిగిన ఒక బహిరంగసభలో ఉపన్యసించిరి.

సోషలిస్టులు కాంగ్రెసునుండి విడిపోయి ద్రోహమొనర్చిరని అనేక విమర్శలు బయలుదేరినవి. స్వాతంత్ర్యమును సంపాదించుటకు సోషలిస్టులు కాంగ్రెసుతో అన్నివిధముల సహకరించి పోరాడిరి. స్వాతంత్ర్యము లభించిన అనంతరము, మహాత్ముని ఆశయము మేరకు కాంగ్రెసును రద్దుచేసి లోకసేవాసంఘముగ వ్యవహరించుట ధర్మమైయుండ, నేటి నాయకులు దారిరంగును మార్చి, ధనికవర్గపు కుట్రలకు లొంగిపోయి, అధికార వ్యామోహము, పర్మిట్ల సంపాదన, కొంగవ్యాపారము మొదలగు దుర్నీతుల కలవడుచు ప్రజాసామాన్యమును నిర్లక్ష్యపరచుచు వారికి జీవనవసరములు కల్పించలేక తమ జీతబత్తెములు మాత్రము పెంచుకొనుచు కాంగ్రెసు మహాదాశయములకు విరుద్ధముగా ప్రవర్తించుచున్నారు. సోషలిస్టులు ఈ లోపములను సరియైనపద్ధతులలో విమర్శించి చూపి చక్కదిద్దుటకై ప్రతిపక్షమునందుండి మంచిని భావించిరి. కాని ద్రోహబుద్ధి ఏమాత్రమును లేదు. విప్లవమువ్వా స్వాతంత్ర్యము లభించియుండి నచో తమ స్వార్థము నీడేర్చుకొనలేని గ్రహించియే ఒకవైపున బ్రిటిషువారును మరియొకవైపున కాంగ్రెసులోని ధనికవర్గమును యుక్తిపన్ని గాంధి, నెహ్రూ వంటివారి అభిప్రాయములనుగూడ మార్చగల ఒత్తిడినితెచ్చి, మౌంట్‌బాటన్ రాజీపథకము నంగీకరింపచేసిరి. ఈ విధానము లను సోషలిస్టు పార్టీ అంగీకరింపజాలదు. అంతమాత్రముచేతనే వారు ద్రోహులనియు కొన్నాళ్ళకు కమ్యూనిస్టులనుదురనియు విమర్శించుట వారి కార్యక్రమములపై నిగాయించి ప్రజలలో వారియెడ విముఖత కల్పించుట శోచనీయమగు పద్ధతి.

సోషలిస్టులకు కమ్యూనిస్టులకు సిద్ధాంతములలో కొంత సామ్యముండవచ్చును గాని సాధన పద్ధతులలోను కార్యక్రమములోను అనల్పభేదము కలదు. ఆంగ్లో-అమెరికను లొకవైపునను రష్యా మరియొకవైపునను ఎత్తులు వేయుచుండ కమ్యూనిస్టులు రష్యా ఏజంట్లవలె ప్రతివిషయమునకు వారిని సమర్థించుట ఆరాచకములకు ప్రోద్బల మిచ్చుచుండిరి. సోషలిస్టులు ఎట్టి పరప్రభుత్వమును అంగీకరించక స్వచ్ఛందమగు ప్రజారాజ్య స్థాపనకు పాటుపడుచున్నారు. కమ్యూనిస్టులు 42 లో బ్రిటిషువారికి సాయపడిరి. స్వాతంత్ర్య పదములు పైకి పలుకుచు అధికారం లభ్యమైన దేశములలో ప్రాథమిక హక్కులన్నిటిని అణగద్రొక్కి నియంతృత్వపద్ధతి నవలంబించుచున్నారు. ఇంతేకాక భేదములుండగా సోషలిస్టులను కమ్యూనిస్టులనుట సహించరానిది.

కాంగ్రెసు ప్రభుత్వములు స్వతంత్రము వచ్చిన తర్వాత సాధించినట్లు చెప్పుకొనుచున్నవాటిలో ముఖ్యమైనవి. జమీందారీల రద్దు, మద్యనిషేధము. మొదటిది జమీందారులను పెట్టుబడిదారులుగా మార్చివేయగాని ప్రజలకు మేలు కలుగలేదు. మద్యనిషేధము వంటి సాంఘిక సంస్కరణలు, వివేకముతో ఆతురపడకుండా కావించవలెనని నెహ్రూవంటివారు ఉపదేశించినను వినక ఘనతను ప్రకటించుకొను నుద్దేశములో ఆదాయమంతయు ఒకసారిగా పోగొట్టుకొని, పరిపాలనా వ్యయమును విపరీతముగా పెంచుకొని ఆత్యవసర కార్యములు లేనియు చేయలేక, జీతములు భరింపలేని పరిస్థితికి తెచ్చినందుకు విచారముగానున్నది. ప్రజలు ఈ పరిణామములన్నియు గమనించుచున్నారు. ప్రభుత్వమునకు ఈ పరిస్థితులు తెలియచెప్పవలసిన అవసరమున్నది. అని మీనన్‌గారు నుడివిరి. సభకు జి. సి. వెంకన్నగారు అధ్యక్షత వహించిరి.

సభలు - సమావేశాలు

అనంతపురంజిల్లా రైతు కాంగ్రెస్ మహాసభ 1949 జనవరి 8 9 తేదీలలో ఉరవకొండలో జరుగును.

ఆంధ్రదేశ సెకండరీ పాఠశాలల ప్రధానోపాధ్యాయుల మహాసభ లాగడ ప్రకటించినట్లు డిసెంబరు 13 న విజయవాడ హిందూ హైస్కూలులో కాక, గాంధీ మునిసిపల్ హైస్కూలులో జరుగును.

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు ఎన్. జి. రంగాగారు ఈ నెల 17 న నెల్లూరు జిల్లా పర్యటనకు బ్రయాణమగుచున్నారు. అచ్చట వారు అభ్యర్థనలందుకొనుచు చేసిరి.

రాజకీయ బాధితులకు భూదానం

కళా వెంకట్రావుగారి ప్రకటన

ఉదయసుందరము, డిసెంబరు 7: మదరాసు రాష్ట్రీయులైనవారు సంస్థాన సత్యాగ్రహములలో పాల్గొన్నట్లయితే వారికి రాష్ట్రప్రభుత్వం భూసహాయమేమీ చేయదని, కాని సంస్థానవాసులు వచ్చి మద్రాసు రాష్ట్రంలో జరిగిన సత్యాగ్రహాలలో పాల్గొన్నట్లయితే వారికి భూదానం చేయబడునని రాష్ట్ర రెవిన్యూమంత్రి కళా వెంకటరావు నేడిక్కడ ప్రకటించెను.

నీలగిరిజిల్లాలో రాజకీయ బాధితులకు 15 ఎకరాల భూమి నిచ్చుట కష్టమనీ, 1921 నుండి 1942 వరకూ సత్యాగ్రహాలలో పాల్గొన్నవారి విషయం ముందాలోచింపబడుననీ, తరువాతిమాత్రమే పాల్గొన్నవారి విషయం తరువాత వచ్చుననీ కూడా ఆయన అన్నాడు.

మదరాసు కార్పొరేషన్

మదరాసు కార్పొరేషను కౌన్సిలు మంగళవారం సాయంకాలం 4-30 గ. సమావేశమయి 5½ గంటలసేపు జరిగినది. ఇంతసేపు స్థాయిసంఘ సభ్యుల ఎన్నికలు జరిగెను. ఇద్దరు తప్ప, తక్కిన అందరు ప్రోగ్రెసివు మునిసిపలు పార్టీ సభ్యులే గెలిచిరి. నేషనలు మునిసిపలు పార్టీ సభ్యులు పెక్కుమంది ఓడిపోయిరి. ఇంకను, పన్నుల అపీలు సంఘం ఎన్నిక వ్యవధిలేక జరుగలేదు.

పన్నులు ఆర్థిక స్థాయిసంఘమునకు యీ దిగువవారు ఎన్నుకొనబడిరి:- ఎం. రాధాకృష్ణపిళ్లై, ఎ. దొరైరాజు, కె. ఇబ్రహీం, ఎస్. సి. సి. ఆంతోనిపిళ్లై, అబ్దుల్ హమీదుఖాను, వి. మునుస్వామి, ఎ.ఆర్. వి. ఆచారి.

టవుసుప్లానింగు కమిటీకి యీ దిగువవారు ఎన్నుకొనబడిరి:- సి. తాదులింగ ముదల్యారు, షిబస్తులా, వి. దేవరాజులు చెట్టి, ఎం. ఎస్. రత్నవేలు, ఎం. హెచ్. కాసిముసేటు, ఎస్. జ. స్టువర్టు, ఎస్. తిరువెంగడనాయకరు.

వర్క్సు స్టాండింగుకమిటీ:- ఎస్. జీవరత్నం, పత్రికాల వెంకట్రామను, ఎ. ఎం. సంబంధం, జి. ఎ. అబ్దుల్ భావర్, ఎం. అహమ్మదు మొహిఉద్దీను, డి. కె. కన్నప్పగు, పి. ఆర్. నమ్మాళ్వారు.

ఉద్యోగుల మార్పు

శ్రీ కుమార పణికరుగారు హోము శాఖ అసిస్టెంటు కార్యదర్శిగను, వి. శంహాత్రిగారు రిజెన్యూశాఖ ఆడిషనలు అసిస్టెంటు కార్యదర్శిగను నియమింపబడిరి.

పంపుకుఇచ్చిన పెట్రోలు దుర్వినియోగం

వ్యవసాయమునకు పారిశ్రామిక పనులకు ఇవ్వబడు పెట్రోలు దుర్వినియోగమయ్యే సందర్భములను వ్యవసాయశాఖ డెమాన్‌స్ట్రేటర్లు గమనించుమంటి అట్టి కేసులను సమీపంలోని పోలీసుస్టేషనులకు తెలియపరచవలెనని మదరాసుప్రభుత్వము ఉత్తరువు చేస్తున్నది. రెవిన్యూ ఇన్‌స్పెక్టర్లు ప్రొహిబిషన్ సబ్ ఇన్‌స్పెక్టర్లు పోలీసు సబ్ ఇన్‌స్పెక్టర్లుకూడా యీ విషయంలో జాగరూకులై యుండవలసినట్లు ప్రభుత్వం హెచ్చరించి యున్నది.

నరసన్నపేట తాలూకా కాంగ్రెస్ ఎన్నికలు

కోటబొమ్మాళి, డిసెంబరు 6: నరసన్నపేట తాలూకా కాంగ్రెస్ సర్వసభ్య సమావేశం నిన్న కోటబొమ్మాళిలో జరిగినది. బమ్మిడాయిపు అధ్యక్షులుగా, గొడ్డు లచ్చనాయుడు, కోరాడ సూర్యనారాయణ కార్యదర్శులుగా ఎన్నుకొనబడిరి.

శరత్‌బోస్ కొత్తపార్టీ

వియన్నా, డిసెంబరు 7: యూరపియన్ ప్రాబల్యంతో పనిలేని ఆగ్నేయాసియా ఐక్యరాజ్య సమితిని స్థాపించుటే తన లక్ష్యమని, బ్రిటిషువారి పలుకుబడిని ఇండియాలో సమూలంగా పెరికివేయుటకు తాను స్థాపించిన సోషలిస్టు రిపబ్లికన్ పార్టీ పని చేయుచున్నదనీ, శరచ్చంద్రబోసు నేడు విరించెను.

ఆరోగ్య నిమిత్తం యూరప్ సంచారం చేయుచున్న శరచ్చంద్రబోసు నేడు వియన్నానుండి పారిస్ బయలుదేరును.

అక్కడ సూదియాలో విదేశీయు లెట్టి దౌర్జన్యమునకు దిగకుండా ఇండియా, పాకిస్తాన్, నేపాల్, బర్మా, సింహళములు ఒప్పందంలో ఐక్యరాజ్య సమితి నొకదాని నేర్పరుచుకొనునని ఆయన అన్నాడు.

యుద్ధబూతులకు క్రింద బ్రిటిష్ వారు ఇండియా కివ్వవలసిన 8 కోట్ల పౌనులను తిరిగి, యివ్వనిచో ఇండియాలో వున్న బ్రిటిషువారి ఆస్తి హక్కులన్నీ లాగి వేసుకొనుటకు తాను చూచించిన ఫెడరేటి సోషలిస్టు రిపబ్లికన్ పార్టీ సిద్ధమని ఆయన చెప్పెను.

గృహ పరిశ్రమల సలహా సంఘం

దాని కార్యక్రమము

న్యూఢిల్లీ, డిసెంబరు 7: ఇండియాప్రభుత్వ పారిశ్రామిక సహాయశాఖవారు, ఈ శాఖకు చెందిన మంత్రి డా॥ శ్యామప్రసాదు ముఖర్జీ అధ్యక్షతతో గృహ పరిశ్రమల సలహాసంఘం ఇటీవల ఏర్పరచిరి. గృహపరిశ్రమల డైరెక్టరేటుకు డైరెక్టరే ఈ సంఘానికి కార్యదర్శిగా నుండును.

ఈ సంఘము ఈ కింది కార్యకలాపములు నిర్వర్తించును: గృహపరిశ్రమలు, చిన్న పరిశ్రమలు నెలకొల్పి అభివృద్ధి పరచుటయందు ప్రభుత్వమువారికి సలహా లిచ్చుట; ఈ చిన్న పరిశ్రమలను భారీ పరిశ్రమలతో సమన్వయ పరచుట; కేంద్ర రాష్ట్ర ప్రభుత్వములు ఈ పరిశ్రమలనిర్మాణమునకు చేయుప్రయత్నములను సమన్వయ పరచుట; ఈ పరిశ్రమలు తయారు చేయు సరకులను దేశములోనూ, దేశాంతరములలోనూ విక్రయించుటగురించి ప్రభుత్వమునకు సలహాలిచ్చుట.

ఈ సంఘమువారు డిసెంబరు 13, 14 తేదీలలో సమావేశమై కొన్ని ఉపసంఘములను నియమింతురు. చేనేతకు ఒక ఉపసంఘముండును.

మద్య నిషేధచట్టం క్రింద శిక్షలు

చిలకలూరిపేట

చిలకలూరిపేటకు 13 మైళ్ల దూరాన వున్న కోలాలపాడుగ్రామంలో దొంగసారా నిల్వచేస్తున్నట్లు వార్తలు రాగా స్థానిక ప్రొహిబిషన్ సబ్-ఇన్‌స్పెక్టరుగారు, యిక్కడ శిక్షణపొందుతున్న సేవాదళసభ్యులలో 30 మందిని తోడుకొనితీసికొని నవంబరు 30-న అచ్చటికి జల్లి ఇళ్లు సోదాచేసి 24 బానల కల్లు, 16 సీసాల సారా పట్టుకొనిరి. సారా, కల్లు ఇంట్లో దాచివుంచిన 10 మంది వ్యక్తులను పట్టుకొనిరి. వారందరిని చిలకలూరిపేట తీసికొచ్చి జైలులో పెట్టిరి.

తిరుత్తని

తిరుత్తనితాలూకా, కోరమంగలం గ్రామమునసబు, పాతిపాటి కన్నిరాజు సారాయి త్రాగి వచ్చుచుండినాడను కారణముతో తిరుత్తని ప్రొహిబిషన్ పోలీసువారు కేసు పెట్టిరి. పుత్తూరు స్టేషనరీ సబ్ మాజస్ట్రేటు పీతాంబరరాజుగారు విచారించి, కన్నిరాజుగారికి ఒక మాసము కఠిన శిక్ష విధించిరి.

రేడియో ప్రోగ్రాములు

విజయవాడ

డిశంబరు 11 శనివారం

విజయవాడ (357.1) మీటర్లు

ఉ. 7-0 సుప్రభాతం 7-10 తెలుగు వార్తలు. 7-20 రంగస్థలము, ఆకుల నరశింహారావుగారి పాటలు. 7-30 సబ్బివిసు మాలతిదేవి, పాట. 8-0 ఇ. వార్తలు. 8-15 సబ్బివిసు మాలతిదేవి, పాట. 5-30 బొమ్మరిల్లు, బిడ్డల కార్యక్రమం. 'పేరెన్టోయి' పరిచయము, భారతభూమి, రూపకం. చిలకపలుకులు. మీ ఆటలు పాటలు కథలు. చెప్పుకోచూదావు. చిక్కుప్రశ్నలు. 6-0 ఇ. వార్తలు. 6-10 స్థానిక వార్తలు. 6-20 రంగస్థలము— ఆకుల నరశింహారావు పాటలు. 6-30 గ్రామస్తుల కార్యక్రమం, మదరాసునుండి 7-15 తెలుగు వార్తలు. 7-30 శ్రోతలేఖలకు జవాబు. 7-45 మదరాసులోవలె 8-0 జి. వైదిస్వామి నాగస్వరం 9-0 ఇ. వార్తలు. 9-15 ఆంధ్రదేశ జానపదగీతాలు 9-30 గీతామాధురి, రికార్డులు. 9-40 మదరాసులోవలెనే.

మదరాసు

డిశంబరు 11 శనివారం

మదరాసు (2)

7-20 రికార్డులు. 7-30 ఎ. వి. చల్లమ్మగు. 1 మహిళాముండలి, నాగరిక నాయకి, రజిని రచించిన రూపకం. దిల్రుబ వాయిద్యం. పౌండ్యాపోషణ క్షేత్రములు, ప్రసంగం. 1-30 ఇ. వార్తలు 1-40 తెరగానం. 2-5 తె. వార్తలు. 4 బిడ్డలకు ఇంగ్లీషులో 4-30 ఇ. వాయిద్యం. 5-30 రాజేశ్వరియొనను, వీణ, పాట. 6-30 గ్రామస్తుల కార్యక్రమం. ఎం. వెంకటరాజు గీతాలు, మన రాజ్యాంగ మీమాంస సభ-సంభాషణ. మీ రాష్ట్రజనా. అణు విజ్ఞానము. కబుర్లు. 7-30 శ్రీమతి వైనాట్టు, ప్రక్కయింటి ఎంగిలిపు బాలు, మునిమాణిక్యం నరశింహారావు ప్రసంగం. 7-45 ఎస్. సి. వి. తిరోకిలం పాట. 9-15 చరిత్రమార్చి ఇంగ్లీషు ప్రసంగం. 9-30 రికార్డులు. 9-40 నాట్య సంగీతం. 10 నృత్యగానము.

భారత్ బ్యాంక్ లి॥

హెడ్ ఆఫీసు: ఢిల్లీ

చెల్లించిన మూలధనము . . . రు 2,01,37,175
రిజర్వు ఫండు . . . రు 40,00,000

దేశమంతటను
200 పైగా ఆఫీసులు కలవు.

అన్ని రకముల
బ్యాంకింగ్ వ్యాపారము
చేయబడును.



చేతులు మన్నగా మృదువుగా ఉంచటానికి

ప్రతిరోజూ కొంచెం 'వెల్‌కం' టాయిలెట్ లానోలైన్ రాస్తే, మీ చేతులు చాలా అందంగా ఉంటాయి. ఇది రాయటంవల్ల, చర్మం నున్నగాను, మృదువుగాను ఉంటుంది-ఎండవల్ల, దుమ్ము గాలివల్ల చేతులు, ముఖం, దండచేతులు పాడుబారకుండాను, కఠినము కాకుండాను ఉంటాయి. పురుషులు దీనిని వాడినట్లయితే, కష్టపుపనిచేసిన నిత్యక్షౌరం చేసుకొనటంలో ఉండే బాధను తీసివేస్తుంది.

'WELLCOME' BRAND
'వెల్‌కం' బ్రాండ్
టాయిలెట్ లానోలైన్
బ్రోమ్ వెల్‌కమ్ అండ్ కొ తయారి



B.11

a quick remedy for FILARIA
ARSENO-TYPHOID

లోద సంబంధమైన అన్ని జబ్బులకు పరీక్షింపబడి మంచి గుణముగల ఔషధమిది. అట్టి జబ్బులను తప్పక పోగొట్టి బాధను తగ్గించి జీవితసౌఖ్య మనుభవింపజేయును.

CALCUTTA CLINICAL RESEARCH ASSN, Ltd., 6, chowringhee Rd, Calcutta
Branch: SITABALDI, NAGPUR.



అయుర్వేదాశ్రమం లిమిటెడ్ మదరాసు 17

పూజా కన్సెషన్ - ఏ మాదిరైనా ఎన్నుకోండి - ఒకటే ధర.



స్విస్ మేడ్-ప్లాస్టిక్ బాండ్ అమర్చినవి. 3 సంవత్సరములు గ్యారంటీ.

5 రాళ్ళు క్రోం కేసు	రు 2a/8
డిటో రోల్డ్ గోల్డు ..	రు 38/-
7 రాళ్ళు క్రోం ..	రు 42/-
డిటో రోల్డ్ గోల్డు ..	రు 43/-
15 రాళ్ళు క్రోం ..	రు 55/-
డిటో రోల్డ్ గోల్డు ..	రు 68/-

ఉచితం:- ఏ 2 రిస్టు వాచీల ఆర్డరుపైనైనా ఒక U.S.A పెంటెన్ పెన్ ఉచితము.
పోస్టేజి 14 అణాల అదనము.

YOUNG INDIA WATCH Co., Post Box 6744, CALCUTTA.

ఇండియాయొక్క
ఉన్నతమైన
బిస్కట్లు

అనేక ఇతర రకములు

DALMIA
DE-LUXE

ఇప్పుడే తయారు చేయబడినవి
గోధుమవర్ణముగలవి
బాగా పేక్ చెయబడినవి

ఉత్కృష్టమైన బిస్కెట్లు

పాటియాలా బిస్కెట్ మ్యానుఫేక్చరర్స్, లిమిటెడ్, రాజపూర్, పాటియాలా.

ఆ దగ్గుని అరికట్టండి
గ్లైకోడిన్
టెరిప్-వసాకా వాడి
దగ్గుకి అమోఘమయిన మందు
డాక్టర్లందరూ సిఫారసు చేసే మందు
అతిరుచిక్
వారివలయందు చేయబడినది
AL 506

ప్రాథమిక పాఠశాలలలోని ఉపాధ్యాయులకు
ఒక అపూర్వావకాశం

15-12-1948 నుండి 1949-వ సంవత్సరం అక్టోబర్, 1950-వ సంవత్సరం మార్చినెలలో జరుగు S. S. L. C. పరీక్షల క్రమముగా, 10, 15 చొప్పునలు తపాలు మూలము పాఠములు బోధింపబడును. "మనం పరీక్షకు VIII Standard. S. S. L. C పరీక్షలో ప్యాసు కావడానికి తగిన పాఠ్యాంశం కాని, సామర్థ్యంకాని మనకు లేదని యెంచి యుపాధ్యాయులు నిరుత్సాహపడనక్కరలేదు. దగుమను, రాజమును వర్తమానేశ్వరునక, వారు మా సంస్థలో నొక బంగారయిన గ్యారంటీక్రింద చేరి, మా పరిపూర్ణ సాహాయ్యముతో సులభముగా మొదటివర్యాయమే పరీక్షలో జయముపొందవచ్చును.

1950-వ సంవత్సరం మార్చినెలలో జరుగు Andhra Matric, Madras Matric పరీక్షలకు చదువగోరువారు - ఇప్పటినుండి తపాలు మూల మొక్క గ్యారంటీ బాంధు ననుసరించి 15 చొప్పునలు Postal Tuition పొందవచ్చును,

పూర్తి వివరములకు 4 అణాల తపాలు బిళ్లలతో:
The Secretary, Murthy's Tutorial Institute, Villupuram. S. I. Ry.

వ్యవసాయదారులకు, పారిశ్రామికులకు మంచితరుణము
ఇదిగో స్లేవియా
శ్రేష్ఠమైన జెకోస్లావేకియా
క్రూడ్ ఆయిల్ యింజిన్
* మీకు అందుబాటులో నున్నది.
* కోల్డు స్టార్టు
* నాలుగు స్ట్రోకులు
* సింగిల్ సిలిండర్
* డబుల్ ఫ్లయ్ వీల్సు
* పనిచేయించుట సులభం
* దృఢమైన నిర్మాణము
* ఖర్చు తక్కువ.
Correspondence Strictly in English.
Phone; 25340 AGENTS Grams; 'CONVERTOR'
MODERN ENGINEERING CO.
107, Apollo Street, Fort, BOMBAY.

శ్రీ విరోధినామ సంవత్సర పంచాంగం

శుభానికి గాని అశుభానికి గాని పంచాంగము చూడని హిందువుండడు. ప్రతి హిందుగృహానికి తప్పనిసరి వస్తువు పంచాంగము.

దైవజ్ఞ భూషణ
బ్రహ్మశ్రీ పిడపర్తి కృష్ణమూర్తి శాస్త్రులు
గారిచే గణింపబడినది.

ఆంధ్రపత్రికా పంచాంగం

వెల 1000 కి రు. 175/- 100 కి రు. 20/- 1-కి రు. 0-4-0

దైవజ్ఞుల ప్రత్యేకము. మీ దగ్గర దైవజ్ఞులు తెలుపుము. ఆర్డరుతోపాటు, సగం వైకం అడ్వాన్సుగా పంపవలెను.
(1000 ప్రతులకు ఆర్డరిచ్చువారి చిరునామా ముఖపత్రముమీద ముద్రించబడును.)

వివరములకు: మేనేజరు.

ఆంధ్రపత్రికా కార్యాలయం, మద్రాసు.



కాకినాడలో జరిగిన ఆంధ్రరాష్ట్ర మహిళాసంఘ 19-వ వార్షికసభ సమావేశం.

జాతిపురోభివృద్ధి: స్త్రీల బాధ్యతలు

ఆంధ్రరాష్ట్ర మహిళా సభ అధ్యక్షోపన్యాసము

ప్రభుత్వశాఖ లన్నిట స్త్రీలకుద్యోగాలివ్వాలని తీర్మానం

కాకినాడ, డిసెంబరు 7: "ఏజాతి నాగరికతయైనను తెలిసికొనుటకు ఆజాతి స్త్రీల పౌన్నత్యమే మానదండమైయున్నది. దేశమందలి స్త్రీలు విజ్ఞానవంతులు సమర్థులు అయినచోగాని జాతీయాభివృద్ధి కలుగజాలదు. ముఖ్యముగ విద్యావతులగు స్త్రీలుతోటి సోదరీల అభ్యుదయమునకై పూనుకొనవలెను." అని శ్రీమతి కొండా పార్వతీదేవిగారు ఈ నెల 4, 5 తేదీలలో ఇచ్చట జరిగిన ఆంధ్రరాష్ట్ర మహిళా మహాసభకు అధ్యక్షత వహించుచు నుడివిరి:

పార్వతీదేవిగారు తమ అధ్యక్షోపన్యాసములో మొదట జాతిపిత మహాత్మాగాంధికి అశ్రుతర్పణ మొనర్చి, ఆయన ఆశయ సాధనకు అందరు కృషిచేయవలెననిరి. హైదరాబాదులో శాంతి భద్రతలు నెలకొల్పి ప్రజలనున్నవలకు పాత్రులయినందుకు ప్రభుత్వమును అభినందించిరి. ఆంధ్రరాష్ట్ర సత్వర స్థాపనకై ఆంధ్రులందరు ఆందోళన గావింపవలెననిరి. దేశములో వివిధరాష్ట్రములకు మధ్యమైత్రి ఏర్పడుటకు సామాన్యభాష అవసరమని, సులభముగ నేర్చుకొనుటకు వీలై దేశభాషలతో సన్నిహిత సంబంధముగల హిందీభాషయే అందుకు తగినదని, కాని అది ప్రాంతీయ భాషల అభివృద్ధికి ఆటంకము కారాదని, శాస్త్ర పరిజ్ఞానాభివృద్ధికి, అంతర్జాతీయ మైత్రికి ఆంగ్లభాష నేర్చుకొనవలెననిరి.

ప్రభుత్వ ధోరణి

విద్యార్హత, యోగ్యతలను బట్టి జాతి మత వివక్షతలేక స్త్రీలకు పురుషులకు అన్ని శాఖలలోను ఉద్యోగము లివ్వబడునని రాజ్యాంగ చట్ట ప్రణాళిక యందు వ్రాయబడియున్నను, ఆచరణకు తెచ్చునప్పటికి పరిపాలనా పోలీసు శాఖల యందు స్త్రీలకు ఉద్యోగార్హత లేదనిరి. అఖిల భారత మహిళా సంఘము వారు శ్రీమతి రాజకుమారి అమృతకౌర్ గారి ఆధిపత్యమున మంత్రివర్గము వారికద్దకు రాయబారము పోయగా, స్త్రీల స్థానము కేవలము ఇంటి కద్దనే యని ఒక మంత్రిగారును, ఒక్క శాఖయైన స్త్రీలు లేనిశాఖ యుండకూడదాయని మరి యొక మంత్రిగారును నుడివిరి. వాదవివాదములు జరిగిన పిమ్మట ఉద్యోగముల నిచ్చుటకు సమ్మతించిరి. మద్రాసు ప్రభుత్వము దరఖాస్తులు వచ్చినప్పుడు ఆలోచించదమనిరి. దీనిని బట్టి జాతీయ ప్రభుత్వము బలవన్నేనను, మనకు కావలసిన హక్కుల కొరకై ఆందోళన చేయవకాని, పొందలేకున్నామని స్పష్టమగుచున్నది. ఉద్యోగ విషయములో స్త్రీలందరు ఉద్యోగములు చెయ్యవలెనని కాదు. కాని యోగ్యతను బట్టియు, అవసరమును బట్టియు, అవివాహితలు, విధవలు, నమస్త్రీలకు అన్ని ఉద్యోగముల యందును అవకాశము కల్పించుట యుక్తము. స్త్రీలు పరిపాలనా పోలీసు శాఖల యందు సమర్థించ గలుగుదురా యను సందేహము కొందరికి కలుగును కాని, ఝాన్సీలక్ష్మీబాయి, రాణీభవాని, రాణిఅహల్యా, సుల్తానా రజియా బేగమ్ రుద్రమదేవి నాయకురాలు. ఈ కాలమందు విజయలక్ష్మి రాజకుమారి అమృతకౌర్, సరోజినీదేవి, కమలాదేవి, హంసామేతా చెయలను వారును ఈ సందేహమున కాస్పదము లేదని రుజువు చేసిరి.

మహిళాసభ కృషి

మనభారతీయ ప్రభుత్వ మేర్పడినది. మనకు కావలసిన సౌకర్యములన్నియు వారే కలుగజేయుదురు గాన మహిళా సంఘము యొక్క ఆవశ్యకతయేలేదని కొందరనుచున్నారు. ఇప్పటికన్నియో సంవత్సరముల నుండి సంపూర్ణస్వాతంత్ర్యము ననుభవించుచున్న అమెరికా, ఇంగ్లాండు, స్విట్జర్లాండు, స్వీడన్ మొదలగు దేశములలో నే స్త్రీల సంఘము లేర్పడి స్త్రీల సాంఘిక రాజకీయ, ఆర్థిక హక్కులకొరకై పోరాడుచున్నారు. స్వాతంత్ర్యము లభించి సంవత్సరము మాత్రమే అయిన మనదేశములో మహిళాసంఘావశ్యకత ఎంతయేని కలదు.

పిక్నిప్పో అనుపేరుతో గ్రామములందలి ప్రజలకు అఖిల భారత మహిళా సభ, ఉపశాఖవారు వైద్యసహాయ మొనర్చుచున్నారు. ఢిల్లీలోని మహిళాసంఘమువారు శరణార్థులకును బొంబాయి మహిళాసంఘమువారు, థానాజిల్లాలోను మహారాష్ట్ర సంఘమువారు పలుతావులను గ్రామగ్రామములకు వెళ్ళి ప్రజానీకమునకు వైద్యచికిత్స నిచ్చుచున్నారు. 1943 లో బెంగాలు కరవుసమయమందు బిడ్డల పంరక్షణనిమిత్తము ఏర్పడిన సంఘము వారు 7 శిశుపోషకగృహముల నేర్పాటుచేసి జీవిక విద్య నేర్పుచున్నారు. అమెరికాలో శిక్షణపొందిన మిస్ మేరీ స్వీనీ గారు 80 మందికి, వివిధరాష్ట్రములనుండి వచ్చిన వారికి ప్రాథమిక విద్యాబోధక శిక్షణ ఇచ్చియుండిరి. ఆంధ్రరాష్ట్ర మహిళాసంఘమువారును నూటయిరవయ్యకుటుంబములవారు నివసించుచున్న గ్రామములలో కలుగచేయుచున్నారు.

బిడ్డలశిక్షణ చాలముఖ్యమైనది. ఎట్టి వాతావరణమునందుండిన బిడ్డలు గుణములు తెలివితేటలు కలవారగుదురు. స్వకర్మితమైన కొన్ని శక్తులతోపుట్టును. అట్టిశక్తులను సక్రమమార్గమున ఉపయోగించునట్లు చేయుట తల్లిదండ్రుల ఉపాధ్యాయినుల బాధ్యత అయియున్నది. మానసికశాస్త్రమును బాగుగ తెలిసినవారి ఆధీనమందు బిడ్డలనుంచుట అవసరము. అందుకై శిశుక్షేమశాలయందులు స్థాపించుట అవసరము. ఇట్టి సంస్థలను మన ప్రాంతమందును స్థాపించుటకు ప్రయత్నించవలసి యున్నది. జిల్లా కార్యదర్శులు తమశ్రద్ధదీసికొని మన రాష్ట్రములో మిన్నయగు కార్యక్రమము నడిపించుటకు పూనుకొనవలెనని కోరుచున్నాను.

ఆరోగ్యపద్ధతులు, రోగములనికట్టుమార్గములు ప్రజలకమునకు తెలియజేయుట వలనను పలువిధములు వ్యాధులు వ్యాపించుచున్నవి. గ్రామములలో ప్రసూతి చికిత్సాలయములు శిక్షణపొందిన మంత్రిసానులు లేకపోవుటవలనను అనేకమంది గర్భిణీ స్త్రీలు మృత్యువుపాలగుచున్నారు. వీరివారికి వచ్చురోగములకు తగిన వైద్యచికిత్సను పొందుటకు అవకాశము లేక యున్నది. ఇప్పటి ప్రభుత్వ వైద్యశాలల యందైనను తగిన వైద్యచికిత్స లభ్యమగుట లేదు. రోగచికిత్సలయందు కొచ్చు తెగ్గులు పాటించబడుట అన్యాయము. గాన వైద్యచికిత్స సంబంధమును జాగ్యతనంతము ప్రభుత్వమువారే వహించి, అందరికి సమానముగ వైద్యచికిత్సను సమకూర్చి గ్రామములందు తగినన్ని ప్రసూతి చికిత్సాలయములు నెలకొల్పి, ఆరోగ్యవిధులను, రోగ నిరోధక మార్గములను ప్రజానీకమునకు ఉపన్యాసములద్వారా మాజిక్ లాంటరీలద్వారా ప్రబోధించి, భారతప్రజలను ఆరోగ్యవంతులనుగా చేయవలసియున్నది.

మన రాష్ట్రములో మద్యపాన నిషేధ చట్టము అమలు సంగతి పెట్టి నడిపించుచున్నందులకును, హరిజనులకు సమగ్రలతోపాటు సమాన హక్కులు సమానావకాశములు కలుగజేయు చట్టమును చేసినందులకును శాసనసభవారు అభినందనీయులు. వితంతుస్త్రీల ఆస్తిహక్కుచట్టముకేంద్ర ప్రభుత్వం అంగీకరించి చాలకాలమైనను మనరాష్ట్రమున ఆ చట్టము రాక పోవుటయు, శ్రీ కాళేశ్వరరావుగారు ప్రతిపాదించిన బహుభార్యా నిషేధము, విడాకుల సంబంధమైన బిల్లు ఇంకను చర్చలోనే యుండుటయు శోచనీయము. మన ప్రభుత్వమువారు ధర్మశాసన సంబంధముగ చర్చను జరిపించుట ఇప్పటికి నిలుపదలచేసినారు, కాని యోచించిన భారతనారియందు హిందువులకొకటి, క్రైస్తవులకు మరియొకటి, ముహమ్మదీయులకు వేరొకటి, పారసీకులకు అంతకంటె భిన్నమైన చట్టములుండుటయు, ఒక రాష్ట్రమునందొక విధముగ చట్టములును, మరియొక రాష్ట్రమందు వేరొక విధముగ చట్టములను తీర్మానించుటవలన భిన్న భిన్న అభిప్రాయములకును, ఆచార వ్యవహారములకు తావీయ సంగుచున్నది. భారతదేశమున కంతటికిని సంబంధించి ఆస్తి హక్కులను గురించిన ఒకే ధర్మశాసనముండిన, భారతీయుల మందరము ఒకేజాతికి చెందిన వారమను సమైక్యతా భావమును పెంపొందించుటకు తోడ్పడగలదని నమ్ముచున్నాను.

ఏజాతియొక్క నాగరికతయైనను తెలుసుకొనుటకు ఆజాతి స్త్రీల పౌన్నత్యమే మానదండమైయున్నది. దేశమందలి స్త్రీలు విజ్ఞానవతులు సమర్థులు అయినచోగాని జాతీయాభివృద్ధి కలుగజాలదు. ముఖ్యముగ విద్యావతులగు స్త్రీలు తోటి సోదరీల అభ్యుదయమునకై పూనుకొనవలెను. కళాశాలలయందు డిగ్రీలు పొందగనే తమ కర్తవ్యము పూర్తిఅయినట్లు విద్యాధికులు తలంచరాదు. జీవించినన్నాళ్ళు క్రొత్తవిషయముల నేర్చుకొనుటయు, ఇతరులకు బోధించుటయు ధర్మమనువిషయము మరచరాదు. విద్యార్థులను పోషకులు సంవత్సరమునకు నలుగురికైన చదువును వ్రాయను నేర్చుటకు పూనుకొనియు, ధనవంతులను వారు తమ శక్తికొలది ప్రతి సంవత్సరము బీదవారికి అన్నవస్త్రముల కొరకైను నీచ్చుటకు తోడ్పడియు, దేశ కల్యాణమునకు సహాయపడుచుండురుగాక యని కోరుచున్నాను అని పార్వతీదేవిగారు ఉపన్యసించిరి.

మొదటిరోజు కార్యక్రమం

మొదటిరోజున మహాసభను ప్రారంభించవలసిన ఓర్మిళా దేవి గారు కార్యాంతరములవల్ల రానందున వారిస్థానమున సరోజినీదేవిగారు సభను ప్రారంభించిరి. మూర్వనాథానికి కలకత్తరుగారి భార్య ప్రతినిధులకు స్వాగతమిచ్చిరి. చేమకూరి పాపాయమ్మ, ఆదుర్తి భాస్కరమ్మగార్లు పార్వతీదేవిగారి నివాసస్థిని ప్రశంసించిరి.

కర్నూలుజిల్లా ప్రతినిధి గావచ్చిన వి. గుర్రమ్మగారు మహిళాసంఘము ప్రశంసించుచూ పంచతంత్రములను నడిపిరి. ఆనంతపురం, చిత్తూరు, బందరు, విశాఖపట్నం, పిఠాపురం, తాడేపల్లి, గుంటూరు, కర్నూలు, కృష్ణాజిల్లా సంఘముల కార్యదర్శులు తమజిల్లాలలో వారు జరిపిన కార్యక్రమ సాంవత్సరిక నివేదికలను చదివిరి.

జాతి జనకుడు గాంధీజీ మరణానికి, మహమ్మదీయ నాయకుడు జిన్నా మరణానికి, సంతాపము తెలియజేయుచును, సి. రాజగోపాలాచారిగారు గవర్నరు జనరలుగా నియమింపబడినందుకు, డాక్టరు భో. పట్టాభి సీతారామయ్యగారు కాంగ్రెసు అధ్యక్షులుగా ఎన్నుకోబడినందుకు అభినందనములు తెలుపుచును, దక్షిణ ఇండియాలో శాంతి నెలకొల్పడానికి హైదరాబాదులో భారతప్రభుత్వ పోలీసుచర్య వహించుచుండు అధ్యక్షురాలు ప్రవేశపెట్టిన తీర్మానము ఆమోదింపబడెను. తర్వాత నృత్యము, ఆటపాటలు, నాటక ప్రదర్శనముతో నాటి కార్యక్రమము ముగిసెను.

పాపాయమ్మగారు, మహాసభ జయప్రదం కావలెనని కోరుచు మిసెస్ లంకాస్టర్ (లండన్), ఊర్మిళా మెహతా, ఇందిరా రామారావు, లాయ్, కళా రాజేశ్వరమ్మ, గుర్మిణి లక్ష్మీపతిగార్లు పంపిన సందేశములు చదివిరి.

రెండవరోజు కార్యక్రమం

రెండవరోజు సమావేశంలో నాల్గవతేదీ పత్రికలలో శ్రీ. రామసుబ్బమ్మ, ఎ. సుబ్బరత్నమ్మ మరకాంతమందు సంతకాలతో, కాకినాడలో జరుగనున్న ఆంధ్రరాష్ట్రీయ మహిళాసభ ఆంధ్రస్త్రీమణులైనదని, ఎన్నుకోబడిన అధ్యక్షురాలు శ్రీమతి కొండా పార్వతీదేవిగారిపై విశ్వాసరాహిత్యతీర్మానము ప్యాసుచేయబడినయెడల ఆమె సభ నడుపుట కధికారము లేదని వెలువడిన ప్రకటనకు జవాబుగా ఈ క్రింతితీర్మానములు చేయబడెను: దేశానికి, స్త్రీలకు తన జీవితాన్ని అంకితంచేసి స్వార్థత్యాగియైన శ్రీమతి కొండా పార్వతీదేవిగారు మమ్ములను నడుపుటకు సమర్థురాలై యున్నది. బరంపురం, విశాఖపట్నం, తూర్పుగోదావరి, గుంటూరు, చిత్తూరు, కర్నూలు అనంతపురం జిల్లాలనుంచి ప్రతినిధులు వచ్చిన యీ కాన్ఫరెన్సును ఆమె జయప్రదంగా అధ్యక్షురాలై నడిపించింది. కాబట్టి యీ సభ శాస్త్రీయమైనదని యీ సభవారు నిశ్చయించుచు, ఈ సభికేగాక ముందు సభలకు అధ్యక్షత వహించుటకు తెలియున్న శ్రీమతి కొండా పార్వతీదేవిగారిపై మేము సంపూర్ణ విశ్వాసమునకలిగియున్నామని తీర్మానించుచున్నాము.

మినిట్సుబుక్కు, ఆర్థికని వేదిక మూపనిరాకరించి, శాస్త్రీయముగా ఎన్నుకోబడిన సభ్యులు ఇరవైగల సభ్యులుకారని "అప్రమత్త ఆర్డరు" జారవ నివేదించి, అశాస్త్రీయమునుగా సభ్యులు కాని వారిని సభ్యులుగా ప్రవర్తించి అప్పటి రాష్ట్ర కార్యదర్శిని శ్రీమతి ఈ. రత్నమాంబగారు "వాకవుట్" చేసినతర్వాత, జాయింటు కార్యదర్శిని శ్రీమతి వి. పద్మావతమ్మగారు కార్యదర్శి చేసి కార్యభారము వహించవలసినదిగా కోరబడిరి. కాబట్టి ఆ పత్రికాప్రకటనచేసినవారిని ప్రశ్నించుటకు మా కధికారమున్నది. ఏ హోదాలో ఎక్కడ ఆ "విశ్వాసరాహిత్య" తీర్మానము ప్యాసుచేయబడెను? ఆ గృహులు పార్వతీదేవిగారికిగాని, రాష్ట్రమహిళా సభ స్థాయిసంఘసభ్యులు 12 మందికిగాని ఆ విషయమే తెలియకుండా ఎట్లా జరిగింది?

తెన్నేటి వెంకటరమణమ్మ (విశాఖపట్నము); కె. సుందరబాయి (చిత్తూరు); ఎన్. గంగమ్మ (అనంతపురం); వి. ఆదిలేలమ్మ (బందరు); వి. గుర్రమ్మ (కర్నూలు); వి. పాపాయమ్మ (కాకినాడ); వి. శీలావతి, బి. వసంతి, బి. ఆమ్యా (కర్నూలు); ఎస్. బదవపున్నమ్మ పాములపాటి వైశ్యబాయి, సి. శాంతావతి అమ్మ, ఎస్. ఆర్. పున్నమ్మ, ఎస్. అన్నపూర్ణమ్మ, కె. రాజ్యలక్ష్మమ్మ (గుంటూరు); వి. పద్మావతమ్మ జనరల్ సెక్రటరీ, ఎ. జి. రత్నమ్మ (విశాఖపట్నం); కె. వి. వెంకటస్వామి నాయుడు సత్యమినెస్ క్లయిమ్, ఆర్. కన్నమ్మ, ఆదుర్తి భాస్కరమ్మ, వి. మంగమ్మ, సి. స్వరాజ్యమ్మ, వి. వెంకటరత్నమ్మగార్లు ఈ తీర్మానముపై సంతకములు చేసిరి.

పరిపాలనా పోలీసుశాఖలలో అర్హులయిన స్త్రీలకుకూడ ఉద్యోగము లివ్వవలెనని, ఆంధ్రరాష్ట్రం వెంటనే ఏర్పడవలెనని, విద్యాలయములలో ప్రవేశము ఉద్యోగములలో నియామకము చేయుటకు జాతి, మత, కులభేద భావములు వదలిపెట్టి యోగ్యతా సామర్థ్యములనే పరిగణింపవలెనని, ఆంధ్రదేశంలో జిల్లాకొక బాలికల ఉన్నతపాఠశాల, కోస్తాజిల్లాలలో ఒకటి, రాయలసీమ జిల్లాలలో ఒకటి వసతిశాల స్థాపించవలెనని, ఆయిదు పరిసర గ్రామములకొక ప్రసూతి చికిత్సాలయము స్థాపించి ఎక్కువమంది నర్సులను తయారుచేయుటకు ఆవకాశములు కల్పించవలెనని, ప్రతి పట్టణంలో ఒక శిశుక్షేమశాలయం పెట్టవలెనని, బహుభార్యానిషేధ, విడాకులబిల్లులను త్వరలో చట్టములు చేయవలెనని ప్రభుత్వమును కోరుచు తీర్మానములు చేసిరి.

జమీందారులతో బాటు ఈనాములను రద్దుచేయరాదని, కనీసం స్త్రీలకు చెందిన ఈనాములకైనా బిల్లగ్రహింపకుండా చూడాలనీ, శాసనసభలలో స్త్రీలకు జిల్లాకొక స్థానం ఇవ్వాలని పరకట్టుమును నిషేధించవలెనని, దక్షిణ ఆఫ్రికాయందలి ఆంధ్రులకు విశాఖపట్నం, చెన్నపట్నము లందలి వైద్యకళాశాలలో కనీసం రెండేసి స్థానాలివ్వవలెనని మహాత్ముడు నిర్దేశించిన నిర్మాణ కార్యక్రమమును స్త్రీలు దీక్షగా కొనసాగించవలెనని, రేషనింగు తీసివేసి, సిమెంటు, ఇనుము వగైరాలపై ధరల నియంత్రణలుపెట్టి అమలు జరుపవలెనని ప్రభుత్వమును కోరుచుకూడ తీర్మానించిరి.

కార్యవర్గం

నూతన సంవత్సరమునకు అధ్యక్షురాలుగ కొండా పార్వతీదేవి, ఉపాధ్యక్షులుగ వి. పద్మావతమ్మ, కె. సుందరాబాయి, ఆదుర్తి భాస్కరమ్మ, కార్యదర్శులుగ తెన్నేటి వెంకటరమణమ్మ, వి. జె. క్లయిమ్, జి. వెంకటమ్మ, పారిశ్రామిక శాఖ కార్యదర్శినిగ చేయగంటి పాపాయమ్మ, విద్యాశాఖకార్యదర్శినిగ కనుపర్తి వరలక్ష్మమ్మ, వైద్యశాఖ కార్యదర్శినిగ దాసి జ్యోతిబాయి, నిర్బంధనివారణ కార్యదర్శినిగ పంపుచూరి రాజ్యలక్ష్మమ్మగార్లు ఎన్నికలయిరి. ఆహ్వానసంఘ కార్యదర్శిని వందనములతో మహాసభ కార్యక్రమము ముగిసెను.

కావలెను

రాయల్ ఇండియన్ నేవీ, ఇండియన్ సిగ్నల్ కోర్, ఇండియన్ ఎలెక్ట్రికల్ అండ్ మెకానికల్ యింజినీరింగు కోరులో బాలురకు ఉద్యోగముల ఖాళీలు కలవు. కొనుటకి తరగతి ఉద్యోగములకు 15½-16½ సంవత్సరాలు తరగతుల ఉద్యోగములకు 15, 16 ఏండ్ల మధ్యవయసు కలిగియుండవలెను. అందరికి కావలసిన కనీస విద్యాప్రమాణము స్కూల్ ఫైనల్. ఎల్. సి. 2 సంవత్సరములు. పూర్తి వివరములకు మీ తండ్రి అంగీకార పత్రముతో దిగువ అడ్రెసుకు వ్రాయండి.

(1) హెడ్ క్వార్టర్సు రిక్రూటింగు ఆఫీసు, కెడెట్స్ రోడ్డు, పోస్టు బాక్సు నెం 62, బెంగుళూరు.

(2) బ్రాంచి రిక్రూటింగు ఆఫీసు, జి. ఎం. హెచ్. ఓల్డ్ సిన్, రాక్లీల్సు, కోయంబత్తూరు.

(3) బ్రాంచి రిక్రూటింగు ఆఫీసు, పురుష్పేట లైన్సు, మదరాసు.

(4) బ్రాంచి రిక్రూటింగు ఆఫీసు, క్లయివు హైన్సు, త్రివేంద్రం.

(5) ఎస్టాబ్లిషుమెంటు రిక్రూటింగు ఆఫీసు, ఎ. ఎఫ్. (1) హైన్సు-కాలికట్.

(6) ఎస్టాబ్లిషుమెంటు రిక్రూటింగు ఆఫీసు, ఎర్నాకులం.

SENSATIONAL REDUCTIONS
Swiss Made. Grtd. 3 Years.

LADIES. SPECIAL QUALITY.
17 Jewels Chrome Steel back. Rs. 65/-
Rolled Gold Rs. 75/-
5 Jewels Rs. 55/-
5 Jewels Chrome Case with silk band. Rs. 35/-
15 Jewels Rolled Gold Steel back Dustproof. Rs. 80
15 Jewels Chrome case. Rs. 30
4 Jewels Chrome Centre-sec. Rs. 25
Order or write for catalogue.
OMER & Co., (Importers. See A. P.), 142/6. Radha Bazar Street. Calcutta.

గంటల పంచాంగం

సర్వధారినామ మార్గశీర్షము నవమి 1948 సం॥ డిసెంబరు 10 శుక్రవారం
సూర్యోదయము ప 11-18 సూర్యాస్తమయం సా 6-42 మ.
శుక్లపక్షము నవమి డిసెంబరు 11 శనివారం
సూర్యోదయము ప 1 29 సూర్యాస్తమయం 9-12 రాత్రి
ప 7-57 ల 9 43 మ.

ఆంధ్రపత్రిక

సర్వధారి సం॥ మార్గశీర్ష శుక్లనవమి
శుక్రవారం

కొరియా భవిష్యత్తు

కొరియాను తిరిగి స్వతంత్ర రాజ్యముగ ప్రతిష్ఠించుటకు, ప్రజాస్వామికమార్గమున ఆ దేశముపురోగమించుటకు కోహద మివ్వగల పరిస్థితులను కల్పించుటకుగాను తాత్కాలిక కొరియా ప్రజాస్వామిక ప్రభుత్వమును స్థాపించుటకు 1948 డిసెంబరు మాసమున మాస్కోలో జరిగిన అగ్రరాజ్య విదేశాంగ మంత్రుల సమావేశము తీర్మానించెను. అపుడే దక్షిణ కొరియా ఆక్రమణలోను, ఉత్తర కొరియా రష్యా ఆక్రమణలోను ఉండవలెనని, ఉభయరాజ్యముల ప్రతినిధులతో ఒక అజ్ఞాబృందము సంఘమేర్పడి, మాస్కోనిర్ణయమును అమలు చేయు నిమిత్తము కొరియా రాజకీయపక్ష ప్రతినిధులతో సంభాషణలు జరిపి తాత్కాలిక ప్రభుత్వ స్థాపనకు కృషిజరుపవలెనని, నిర్ణయించెను. కొరియా సమైక్యతా సాధనకు అమెరికా రష్యా ప్రతినిధులు సోహద మివ్వవలెనని మాస్కో ఒడంబడిక ఆదేశించెను. ఈ మూడు సంవత్సరములలో ఎన్ని ప్రయత్నములు జరిగినను మాస్కో ఒడంబడికయందలి ఏ ఒక్కఫలితముకూడ అమలుకాలేదు. కొంతకాలము రష్యా అమెరికా జాయింటు సంఘము పనిచేయుటకు వీలుగాకుండెను.

బెర్లిన్ విషయములో వలెనే కొరియా సమస్యను గురించి కూడ రష్యాతో సమాధానము కుదరలేదని, కనుక బహుళరాజ్యసమితి ప్రమేయము కల్గించుకొని కొరియా సమస్యను పరిష్కరింపవలెనని అమెరికా గతసంవత్సరము సమితి రాజకీయ ఉపసంఘమును కోరియుండెను. కాని అతఃపూర్వము కొరియాకు అంతటికి గాక తమ ఆక్రమణలోనున్న దక్షిణకొరియాయందు 1946 ఫిబ్రవరి 14వ తేదిన తాత్కాలిక ప్రభుత్వమును కొలకొల్పెను. ఆ ప్రభుత్వమును కమ్యూనిస్టులు బహిష్కరించియుండుటచే రష్యా, అమెరికా చర్యను ఆమోదించియుండలేదు. కొరియా అయిదు సంవత్సరముల వరకు అగ్రరాజ్య చతుష్టయ ధర్మకర్తృత్వములో ఉండవలెనను మాస్కో నిర్ణయమును ప్రతిఘటించువారికి ఈ తాత్కాలిక ప్రభుత్వమునందు స్థానమిచ్చెనని రష్యా అమెరికాపై ఆరోపణ చేసి ఐక్యకొరియాస్థాపనకు జరుగు ప్రయత్నములతో సహకరింపనిరాకరించెను. కనుక నే మాస్కో ఒప్పందము ననుసరించి సియోల్‌లో దాదాపు రెండుమాసములు అనేకరికా రష్యా ప్రతినిధులు జరిపిన సంప్రతింపులు భగ్నమయ్యెను. ఇట్టి సంప్రతింపులవలన ప్రయోజనము లేదని ఈ జాయింటు సమావేశమును కాలపరిమితి లేక అంతరికా వాయిదా వేసెను. ఇది రష్యా అభిమతమునకు అనుగుణముగనే యున్నది. ఉత్తర దక్షిణ కొరియాల సహకారము అసాధ్య మనుచును. రష్యా 1947 లో తన సేవలను ఉపసంహరించుకొనునని అనే విధముగ అమెరికా కూడ తన సేవలను ఉపసంహరించుకొనవలెనని అపుడు కొరియా ప్రజలు ఇతరుల తోడ్పాటులేక తమ కష్టమైన ప్రభుత్వమును ఏర్పరచుకొనగలరని సూచించెను. అంతకు పూర్వము ఇట్టి చర్యకు అమెరికా సిద్ధముగనుండెను; కాని రష్యా ప్రతిపాదించుటవలన సైనిక ఉపసంహరణమును ఇతర సమస్యలనుండి వేరు చేయుటకు వీలుగాదని వాదించెను.

వాస్తవమునకు అమెరికా, రష్యాలు కొరియాను రెండుగ విభజించి, రెండుప్రాంతముల సంపర్కమును సాధ్యముగాకుండ చేసినందుకాలము ఐక్య కొరియా, అఖండ కొరియా జాతీయ ప్రజాస్వామిక ప్రభుత్వము సాధ్యముగాదు. రష్యా తన ప్రాంతమున కమ్యూనిస్టు రిపబ్లిక్‌ను స్థాపించినది. ఆ రిపబ్లిక్‌ను సంరక్షించుట కవసరమైన సైన్యమును తయారుచేసినది. రష్యా "యుద్ధము"ను కొరియా ప్రజలే నిర్వహింపగలరు కనుక రష్యాసేనల ఉపసంహారమున కెట్టి అభ్యంతరములు ఉండజాలవు. అంతేగాక దక్షిణ కొరియాయందలి కమ్యూనిస్టు పక్షములకు ఆయుధములనిచ్చి వ్యవస్థను కూడ ప్రోత్సహించి అమెరికా సర్వరచిన ప్రభుత్వమును కూలద్రోయుటకు కూడ ప్రయత్నించెను. యథార్థముగ నేడు అమెరికను సేనల ఉపసంహారము జరిగిన కొరియా మూడవస్థ కమ్యూనిస్టు వశము కాగలదు. అమెరికా ఐక్య కమ్యూనిస్టు కొరియాస్థాపనమును నివారించుటకు కొరియా విభాగమునే ప్రోత్సహించుట జరిగినది.

గత సంవత్సరము తిరిగి అమెరికా, రష్యా సంయుక్త సంఘము పని ప్రారంభింపవలెనని జపాను శరణు కోరిన 19 మాసముల తరువాత కూడ కొరియాలో ప్రజాస్వామిక ప్రభుత్వమేర్పడక పోవుట శోచనీయమని అమెరికా ప్రభుత్వ కార్యదర్శి జార్జ్ మార్షల్ పోవిలుంట్ విదేశాంగమంత్రిని హెచ్చరించెను. ఉభయులకు జరిగిన ఉత్తర ప్రత్యుత్తరములు పరిశీలించిన ప్రధాన సూత్రములలో భేదాభిప్రాయము కన్పించదు. పీరిరువురి నమ్మతిపై కొరియా సంయుక్త సంఘము తిరిగి పని ప్రారంభించెను. 1947 మే 13 నుండి ఆగస్టు ఆరంభమువరకు సంప్రతింపులు జరిపెను. కాని మరల ప్రతిష్టంభన మేర్పడెను. ఈ సంయుక్త సంఘము నిరుపయోగమని అమెరికా ప్రభుత్వ తాత్కాలిక కార్యదర్శి లోవెట్ ఆగస్టు 29 వ తేదిన ఈ సంఘమును 'రద్దు' చేసినట్లు ప్రకటించెను. అమెరికా కొరియాలో ఇంతవరకు అనుసరించుచున్న విధానము రష్యాను బలపరచుటకు మాత్రమే ఉపయోగపడినది. ఈ సమస్యను సమితికి నివేదించినను సమితిద్వారా తన విధానమునే అమలుజరుప యత్నించెను. కనుక నే సమితి నియమించిన ఉప సంఘము ఉత్తర కొరియాలో ప్రవేశింప వీలుగాదని రష్యా అంక్ష విధించెను. ఈ కమీషనును రష్యా బహిష్కరించినది. 1947 అక్టోబరులో సమితి కమీషను పంపుటకు నిర్ణయించినప్పటికి, నేటికి పరిస్థితియందు ఇట్టి మార్పు రాలేదు. ఆకమీషను నివేదికలను తయారు చేయుటను మించి సమస్యా పరిష్కారమున కేమియు చేయలేక పోయెను. కనుకనే రష్యా ప్రతినిధి ఆ కమీషన్‌ను రద్దు చేయవలెనని కోరెను. అట్లుగాక సమితి రాజకీయ సంఘము మొన్నటి సమావేశమునందు, దక్షిణ కొరియా ప్రభుత్వమును గుర్తించుటకు నిర్ణయము చేసెను. దీనివల్ల సమస్యమరింత క్లిష్టమగును. చైనావలెనే కొరియా కూడ జాతీయ, కమ్యూనిస్టురాజ్యములుగ విభాగమగుట తప్పనిసరి అగుచున్నది.

ఉత్తరకొరియా ప్రతినిధికిసమితి సమావేశములో పాల్గొను అవకాశ మివ్వవలసిందిగ చకస్లవేకియా ప్రతినిధి చేసిన ప్రతిపాదనను సమితి ఉపసంఘము నిరాకరించి దక్షిణకొరియా ప్రతినిధికి సమావేశమున పాల్గొనుట కవకాశమిచ్చినందున రష్యా-అమెరికా విభేదములు తీవ్రము కాగలవు.

మాస్కో ఒడంబడిక యందలి ధర్మకర్తృత్వ పరతు నుకాదని, కొరియాపై రష్యా కెట్టి లబ్ధియు లేకుండ చేయవలెనని అమెరికా యత్నించుచున్నదని మాస్కో వర్గముల అనుమానము. కనుక అమెరికా ప్రయత్నములను భంగపరచుటకు రష్యా పనిగట్టుకొనును. ఆ అనుమానము తొలగినగాని, సమాధానము సాధ్యము గాదు. ఈ సమస్య శాశ్వత పరిష్కారమునకు సమితి రాజకీయోపసంఘమునందు భారతప్రతినిధి శ్రీ సెటల్వాడ్ చేసిన ప్రతిపాదనే తరుణోపాయమువలెకన్పించుచున్నది. భవిష్యత్తును గురించి తర్జన భర్జనలు చేయుటకంటె బ్రిటన్, చైనాలో అది లో చేసినట్లు అమెరికా రష్యాలు కొరియానుండి నిష్క్రమించుట ఈ పరిష్కారమున కవసరము.

'నా జన్మదినమును నే నెరుంగను'

అన్నిరోజులు తనకు సమానమని రాజాజీ

న్యూఢిల్లీ, డిసెంబరు 8: భారత గవర్నరు జనరలు శ్రీ సి. రాజగోపాలాచారిగారికి ఈ పంచత్సరము 69 ఏండ్లు నిండును. ఆచారిగారు ఏరోజున పుట్టినో కచ్చితముగా భారత ఆస్ట్రానమికల్ సొసైటీ విలేఖరి ప్రభుత్వభవనమునకు వచ్చి ఆయనతో సంభాషింపగా తన జన్మదినమునుగురించి ఆచారిగారు ఈక్రింది విధముగా చెప్పిరి:

"ఈ పంచత్సరంలో ఏరోజుకరోజున నా జననము తటస్థించి యుండవలెను. కనుక 1948 సంవత్సరంలోనే నాకొక జన్మదినముండవలెను. మా నాయనగారికి జాతకములు వ్రాయుట బాగా తెలిసియుండెను. ఆత్మవిశ్వాసముగూడ ఆయనకు కొండుగా నుండెను. ఈ కారణముచేత ఆయన నా జాతకమును యెచ్చటనో పారవేసెను. 19 వ శతాబ్దాంతమున ఆయన నాకు పెండ్లి చేయ ప్రయత్నించినప్పుడు నా జన్మదిన మేదో తేలకపోయెను. ఆస్తులను, మామలను విచారింపగా కొన్ని పరస్పర విరుద్ధములైన సంగతులు తెలియవచ్చెను. అవి నిరాకరింపబడెను. కనుక నేనెరోజున పుట్టితినో నాకు తెలియదు: ఈ విషయమున నేను మా జిల్లా కాపులస్థితిలోనున్నాను. తాము ఏరోజున పుట్టినో వారికి తెలియదు. ఈ సంవత్సరము నా జన్మదినోత్సవము జరుపు ఉద్దేశ్యము మానవలెనని ఉత్సాహపూరితులగు మద్రాసు మిత్రులను నేను కోరుటకిదియే కారణము. పుట్టినతేదీ తప్పు బగా తెలిసినప్పుడు ఉత్సాహముండదుగదా! అన్ని రోజులు ఒకటే. అనేకమిత్రుల అభినందనములు నాకు నేడు అందుటచేత నా జన్మదినోత్సవము నేడేనని భావించుచున్నాను. పుట్టినరోజు పండుగలు పిల్లలకు చేయుట సుందరము. వృద్ధులు చిత్రిలో వారికి ఆభిరుచి కొండుగానుండును. నా ఈడువారికి పనిచేయుటయేముఖ్యముగాని పంచాంగములోని తారీఖు ముఖ్యము కాదు." (ఆ. ప్రె.)

జనవరి 7 న బొంబైకి రాజాజీ రాక

బొంబై, డిసెంబరు 8: గవర్నర్ జనరల్ రాజగోపాలాచారిగారు జనవరి 7 వ తేదీన బొంబాయికి వచ్చి, రెండురోజులపాటు ఉంటారు. గవర్నర్ జనరల్ పదవి స్వీకరించిన తరువాత వీరు బొంబాయి రావటం ఇదే మొదటిసారి. (యు. ప్రె.)

అంతరధినివేశ వ్యవహారాలు

కలకత్తా ఒడంబడికలో సవరణలు

రాజకీయ సంఘ తాత్కాలిక నిర్ణయం

న్యూఢిల్లీ, డిసెంబరు 8: భారత ప్రభుత్వ విశేషాంగశాఖ నేడొక పత్రికా ప్రకటనలో ఈక్రింది వివరాలు తెలుపుచున్నది.

భారత పాకిస్థాన్ అధినివేశాలలోనిఅల్పసంఖ్యాకవర్గాల స్థితిగతులనుగురించి, ఇతర రాజకీయ విశేషాలనుగురించి విచారించుటకు అంతరధినివేశ సమావేశం చే నియమించబడిన రాజకీయసంఘం నేడుదయం 10 గంటలమొదలు, మధ్యాహ్నం 2 గంటగంటకరకూ ప్రప్రథమంగా సమావేశమయింది. ఈ సంఘం కలకత్తా ఒడంబడికను సమీక్షించి ఒడంబడికలో కొన్నిసవరణలు చేయవలెనని తాత్కాలికంగా నిర్ణయంచేసింది. తేలువుచుకూడా సమావేశమై ఈ సంఘం తన కర్తవ్యమును ముగించవచ్చును.

ఆర్థిక వ్యవహారాలు పరిశీలించుటకు నియమింపబడిన సంఘం మూడవ పర్యాయం నేడు సమావేశమైనది. నిలవవస్తువుల పంపక వ్యవహారాలకు సంబంధించిన సంఘం మొన్న, నిన్న సమావేశమైనది. తిరిగి రేపు సమావేశం కాగలదు. రాష్ట్రముల విభజనకు సంబంధించిన సంఘం ఒకసారి సమావేశం జరిపినది. తిరిగి రేపు సమావేశం కావచ్చును. ఈలోగా ఆయా రాష్ట్రాల ప్రతినిధులు తమలో తాము సమస్యలను చర్చించి, ముఖ్యమైనవానిని పరిష్కరించుటకు యత్నించుచున్నారు. సరిహద్దు తగవులు, సంఘర్షణలకు సంబంధించిన సంఘం ఒకసారి సమావేశమైనది. అదికూడా రేపు సమావేశం కావచ్చును. కాందిశీకుల ఆస్తిపాస్తులను సంబంధించిన సంఘంరోజూ సమావేశమగుచున్నది. తిరిగి సమావేశం కావచ్చును.

ఢిల్లీవర్గాల ఆశాభావము

న్యూఢిల్లీ, డిసెంబరు 8: ఉభయ అధినివేశములలోని అల్పసంఖ్యాక వర్గములకు మనోనిబ్బరమును కలిగించుటకు ధామర్థ్యములో పనిచేయగల బలమైన సంఘమొకటి అవసరమని ఇచ్చట జరుగుచున్న అంతరధినివేశ సమావేశపు లాలోచనలు అభిప్రాయపడుచున్నవి.

ఢిల్లీ సభ ఫలితముగ ఉభయాధి నివేశ ప్రభుత్వములమధ్య చేకూరు నిర్ణయములు తు. చ. లు తప్పకుండ అమలుపరచినఎడల ఇండియా పాకిస్థానుల మధ్య ఏర్పడిన నేటి విషమావస్థ చాలావరకు తొలగిపోవచ్చునని, అమాయక కుటుంబములు ఇబ్బందులకు వదలిపోవలసిన అగత్యము పూడదనికూడ అనుకొనుచున్నారు.

ఢిల్లీ రాజకీయవర్గములు ఉభయ అధినివేశ ప్రతినిధులు ప్రస్తుతసమావేశమునకు ప్రాధాన్యమిచ్చుచున్నారు. పరస్పరాంగీకారముతో ఒప్పందముకుదర గలదను ఆశాభావము వైశేషము ప్రకటించుచున్నారు ఈ ఒప్పందమును అమలులో పెట్టుటఫలితముగ ఇండియా పాకిస్థానులోని, ముస్లింలు, హిందువులు, విభిన్నజాత్యుద్రేకము రస్యమును పొందగలరనీ భావింపబడుచున్నది.

కాశ్మీరులో విశేషముగా హిందువులు, ముసింలు, సిక్కులు స్నేహసౌహార్దములతో జీవించుచున్న విషయము ఒక తార్కాణగా కూడా పేర్కొనబడుచున్నది. కాశ్మీర్ సమస్యను మతి సంబంధమైన సమస్యగా ఇచ్చట తటస్థపరిశీలకులు ఎవరూ భావించుటలేదు. (యు. ప్రె.

బర్మాలో బ్రిటిషువారి ఆస్తులు

లండను, డిసెంబరు 8: నేటి రాత్రి బ్రిటిషు పార్లమెంటులో బర్మా ప్రభుత్వము పరమ కొన్న బ్రిటిషువారి ఆస్తుల పరిహారము విషయమై ఒక సభ్యుడు ప్రశ్నింపగా, ఈ పరిహారము విషయమై ప్రభుత్వము ఆలోచించుచునే ఉన్నదనియు, బర్మా ప్రభుత్వముతో వివాదపెట్టుకొనకుండుటయు, బర్మాఆర్థికముగా బాగు పడుటకును వేచియుండుటయు పరిహారము సంపాదించుటకు ముఖ్య మార్గములనియు ప్రభుత్వ ఖజానా ఆర్థిక కార్యదర్శి డగ్లస్ నేడు చెప్పెను.

నూత్న రాష్ట్రపతి జయపూర్ ప్రయాణం

జయపూర్, డిసెంబరు 8: నూత్న రాష్ట్రపతి డిసెంబరు 15 వ తేదీ ఉదయం 6 గంటలకు ఒక స్పెషల్ ప్రయాణములో ఢిల్లీనుండి జయపూరుకు బయలుదేరి మధ్యాహ్నం 1-40 ని. కు జయపూరు చేరుకొనును. ఈ బండి రేవారి, అల్వార్, బందికుయీలలో మాత్రమే ఆగును.

ఆహారసమస్యా పరిష్కారానికి ప్రజలు సహకరించవలెను

కేంద్ర ఆహారమంత్రి విజ్ఞప్తి

బొంబాయి, డిసెంబరు 8: "ఇండియా తన ఆహారావసరాలకొరకు అమెరికా, ఆస్ట్రేలియావంటి విదేశాలను బిచ్చమెత్తవలసి రావటం భారతదేశానికి, భారతీయులకూ అవమానకరమైన సంగతి. అయితే ఆహారకొరతకు మనం ఎవరినీ నిందించలేము. మన స్వాతంత్ర్యంవచ్చి ఏడాది మాత్రమే అయినది. మనదేశాన్ని ఆహార విషయంలో స్వయంపోషకంగా చేయుటకు జాతీయప్రభుత్వం చేస్తున్న తీవ్ర కృషికి ప్రజలలో అన్నివర్గాలవారూ సహకరించవలెను." అని కేంద్ర ఆహార మంత్రి జైరాందాస్ దౌలత్‌రాం గారు నేడు స్థానిక ఆహారధాన్య, నూనెగింజల వర్తకుల సంఘంలో ఉపన్యసిస్తూ విజ్ఞప్తి చేసిరి.

"రష్యాలో ఆహారవిషయంలో దేశాన్ని స్వయంపోషకం చేయవలెనని ప్రభుత్వం తీవ్రకృషిచేస్తున్నది. వ్యాపారస్తులు దీనికి అనుగుణంగా తమ వైఖరిని మార్చుకోవలెను. ఆహారపదార్థాలను వేటినీ వారు ఎగుమతిచేయరాదు. మన ఎగుమతులను దేశక్షేమమునకే కొలబద్దకో కొలచుకోవలెను. ప్రస్తుతం నూనెతీసినపిండి, పట్టు మన దేశానికి ఎంతో అవసరంగా ఉండగా దానిని ఎగుమతి చేయటానికి అనుమతి ఇవ్వవలెనని కొందరు కోరటం చాల అక్రమంగా ఉన్నది. ఇండియా కొప్పు సహజసంపదలు కలిగినదేశం. మనకు అవసరంలేకుండా ఎగుమతులకు ఉపయోగించే అనేకవస్తువులను మనం ఉత్పత్తి చేయవచ్చును." అని ఆయన అన్నాడు.

రాష్ట్ర ఆహారమంత్రుల సమావేశం

పూనా, డిసెంబరు 8:—బంజరు భూములను సాగుబడి కిందికి తీసుకొని వచ్చుటకు రాష్ట్రప్రభుత్వాలు తలపెట్టిన పథకాలకు గాను అంతర్జాతీయ ద్రవ్యనిధి నుండి ధనసహాయమును కోరు విషయమును చర్చించుటకు వివిధ రాష్ట్రాల ఆహార మంత్రులు, ఆహార శాఖా కార్యదర్శుల సమావేశ మొకటి శనివారం నాడు బొంబాయిలో జరపబడును: ప్రస్తుతం బొంబాయిలో ఉన్న ఇండియా ఆహార మంత్రి జైరాందాస్ దౌలత్‌రాం సమావేశానికి అధ్యక్షత వహింతురు. అంతర్జాతీయ ద్రవ్యనిధి సంఘ సభ్యులుగా ఉన్న దేశాలకు బంజరు భూమి సాగుబడి పథకాలకు అంతర్జాతీయ ద్రవ్య నిధి అప్పు ఇవ్వగలదని నిర్ణయించబడినది. ఈ బొంబాయి సమావేశం పూర్తి అయిన తరువాత ఇండియా ప్రభుత్వం తమ బంజరు సాగుబడి పథకాల నిర్వహణకు గాను అంతర్జాతీయ ద్రవ్యనిధిని అప్పుఅడగగలదు.

రాష్ట్ర ప్రభుత్వాలు తలపెట్టిన బంజరు సాగుబడి కార్యక్రమాలు అధికాహారోత్పత్తిని పెంచినటమే కాక కాందిశీకులకు వసతి సౌకర్యాలను కలిగించుటకు కూడా ఉపయోగపడగలవు.

కంపోస్టు ఎరువు

న్యూఢిల్లీ, డిసెంబరు 8: కంపోస్టు ఎరువును ఉత్పత్తి చేసి ప్రచారంచేసే విషయమై ఆలోచించుటానికి డిసెంబరు 18వ తేదీన జయపూర్‌లో ఒక సమావేశం జరుగనున్నది. ఈ సమావేశం జైపూర్ సంస్థానంలో ఎరువుల ఉత్పత్తికి గల అవకాశాలను పరిశీలిస్తుంది. మన దేశంలోనే దొరికే వస్తువులలో ఎరువులను తయారు చేయు విషయమును పరిశీలించుటకు భారత ప్రభుత్వం ఎర్పరచిన, కంపోస్టు ఎరువు, సంఘం జైపూర్‌లోనే డిసెంబరు 16, 17 తేదీలలో సమావేశం కాగలదు. కంపోస్టు ఎరువు అంటే పశువులపేడ, మనుష్యులపెంట, చెత్త, చెదారం గలిసి తయారు చేసే ఎరువు. గాంధీజీ దీనిని చాల ప్రోత్సహించెను.

ఈస్టిండియా రైల్వేలో ప్రమాదం

కలకత్తా, డిసెంబరు 8: బుధవారము తెల్లవారు జామున గం. 3-38 లకు హౌరాకు 90 మైళ్లలో నున్న మన్కర్ (ఈస్టిండియా రైల్వే) స్టేషనుప్రక్క నిలచియున్న గుడ్సుబండిని మెయిలుకండు మూన్ ఎక్స్‌ప్రెస్ డీకొనెను. గుడ్సుబండి గార్డుకు ప్రమాదమైనదెబ్బలు తగిలి ఆసన్సోల్‌లోని రైల్వే ఆస్పత్రికి చేర్చబడెను ఎక్స్‌ప్రెస్‌లోనివారికి చాలాకొద్దిపాటి గాయము మాత్రమే తగిలెను.

రైల్వే ప్రమాదములలో మృతిచెందిన వారి సంఖ్య

1948 ఆగస్టు 31 నాటితో పూర్తి అయిన అయిదు నెలల కాలములో ఈస్టిండియా రైల్వేలోనే మృతిచెంది, చనిపోయినవారిసంఖ్య 847. 1948 అక్టోబరు 31 తో పూర్తిఅయిన అయిదు నెలల కాలములో బెంగాలు నాగపూరు రైల్వేపై 156 మరు చనిపోయిరి, 123 మరు గాయపడిరి. క్షేమ నియమములు పాటించని కారణమువలన ఈ విపత్తులు సంభవించినవి.

సుప్రీము కోర్టుద్వారా ప్రాథమిక హక్కుల రక్షణ

రాజ్యాంగ పరిషత్తులో ప్రాథమిక హక్కులపై చర్చ

న్యూఢిల్లీ, డిసెంబరు 9: ప్రాథమిక హక్కులపై రాజ్యాంగ పరిషత్తులో నేడు జరిగిన చర్చలో ఆస్తిహక్కులపై చర్చ టి. టి. కృష్ణమాచారి సూచనను అనుసరించి వాయిదా వేయబడినది.

అటుపిమ్మట, ప్రాథమిక హక్కులను అమలుజరుపుకొనుటకు సాధనములనుగురించి చర్చజరిగెను. రాజ్యాంగ పథకములో చేరియున్న ప్రాథమిక హక్కులను తగురీతిని సుప్రీము కోర్టుద్వారా అమలుజరిపించుకొనుటకు ప్రతివ్యక్తికిని అధికారమున్నదని ఒక సూత్రము సూచించుచున్నది.

ఒక్క సుప్రీము కోర్టుద్వారానే కాక ఇతర న్యాయస్థానముల ద్వారా కూడా ప్రాథమిక హక్కులు అమలు జరుపబడవలెననియు, పేదలకు సుప్రీము కోర్టుకు పోవుతాహతు వుండదనియు, కనుక ప్రాథమిక హక్కులను అమలుజరుపు అధికారము అన్నికోర్టులకు వుండవలెనని నాజిరుద్దిన్ అహమ్మద్ సవరణ ప్రతిపాదించెను.

శాసనసభలు విషమ పరిస్థితులలో వానికి తగిన శాసనములు చేయవలెను. కనుక, ప్రాథమిక హక్కులను అమలుజరుపునపుడు సుప్రీముకోర్టు పరిస్థితులను కూడా ఆలోచించి, ప్రాథమిక హక్కులపై పెట్టబడిన నిర్బంధములు పరిస్థితిని మించియున్నవో పరిస్థితికి అనుకూలముగా నున్నవో నిర్ణయించవలెనని వి. ఎస్. సర్వాతే వివరణ ప్రతిపాదించెను.

"ఈ అధ్యాయములో ఉదహరించిన హక్కులను అమలుజరుపుటలో సుప్రీము కోర్టువారు తమకు ఉచితమని తోచిన సూచనలనుగాని ఆదేశములనుగాని చేయుటకు అర్హులై వుండవలెను" అని రెండవ క్లాజును మార్పుచేయవలెనని ఎస్. వి. కామత్ సూచించెను. ముసాయిదాలోని ఈ క్లాజులో సుప్రీముకోర్టువారు జారీ చేయదగిన పలువిధములయిన ఆదేశములు ఉదహరించబడియున్నవి. ముందుముందు కొత్తవిధములయిన ఆదేశములు అమలు జరుగవచ్చును కనుక వీనిని ప్రత్యేకముగా పేర్కొనరాదని ఆయన చెప్పెను.

"ఈ ఆర్టికిలులో ఉదహరించిన హక్కులను ఈ రాజ్యాంగ పథకములోని నిబంధనలను అతిక్రమించి నిలుపుదల చేయరాదు అను నాలుగవక్లాజు ఎత్తివేయవలెనని చెప్పెను తాజామల్ హుసేన్, ప్రాథమిక హక్కులపై ఎట్టి నిబంధనలను ఉండరాదని చెప్పెను. "తిరుగుబాటు, దాడి, లేక 11 వ అధ్యాయములో చెప్పబడిన విషమపరిస్థితులలోతప్ప ప్రాథమిక హక్కులను నిలుపుదల చేయరాదు" అని కాజీ సయ్యద్ కరీముద్దీన్ సవరణ ప్రతిపాదించెను.

లాయక్ అలీతో మంత్రనాలు

రామకృష్ణరావు సమర్దనపై తీర్థా విమర్శ

హైదరాబాద్, డిసెంబరు 8: సంస్థాన కాంగ్రెస్ పోటీ సంఘ కార్యదర్శి బి. రామకృష్ణరావుగారు హైదరాబాద్‌లో ఇండియా ఏజెంట్ జనరల్‌గా పనిచేసిన కె. ఎం. మున్షీగారి పలహారిమాటనే లాయకాలీని కలుసుకొనెనట గదా అని స్వామీరామానంద తీర్థగారికి తెలియజేయగా "హైదరాబాద్ వ్యవహారాలలో జోక్యం చేసుకొనుటకు మున్షీగారికి ఎటువంటి హక్కులేదు." అని చెప్పిరి. సంస్థాన కాంగ్రెస్ నుండి విడిపోయిన వారు తమను కొన్నవస్తు ధర్మాధర్మ విచక్షణా రహితంగా ఉన్నవని తీర్థాగారు చెప్పిరి "వారిని అను సరించేవారు ఎవరైనా ఉండే పక్షంలో, నన్నే తొలగించి, వారే సంస్థాన కాంగ్రెస్‌లో ఉండి యుండెడివారు. తమను అనుసరించు వారు ఎవరూ లేరని వారికి బాగుగా తెలియుయు కాబట్టే వారు ప్రత్యేకంగా ఒక సంఘమును ప్రారంభించి, ఆదే నిజమైన సంస్థాన కాంగ్రెస్ సంఘమని చెప్పుచున్నారు". అని తీర్థగారు చెప్పిరి.

సంస్థాన ముస్లింలు వ్యతిరేక సంఘ ప్రచారమునకు మోసపోరని తనకునమ్మకమేననీ వారు తమతో ఉండగలరని విశ్వసించుచున్నాననీ స్వామీజీ చెప్పిరి.

సంస్థాన కాంగ్రెస్ నాయకుల ఢిల్లీ ప్రయాణం

హైదరాబాద్, డిసెంబరు 8: సంస్థాన కాంగ్రెస్ పోటీసంఘ నాయకులలో నొకరగు మాదిచ్చంద్ర హెడాగారు, భారతజాతీయ కాంగ్రెస్ అగ్రనాయకులు డా॥ రాజేంద్రప్రసాద్ గారితో తమసంఘమే సంస్థాన ప్రజలకు ప్రాతినిధ్యము వహించుచున్న సంఘమని చెప్పుటకు నన్నా వారాన్ఢిల్లీ. పై సంఘకార్యదర్శి బి. రామకృష్ణరావు, కాశీనాథరావు వైద్యాగార్లుకూడ యీ నాలుగు రోజులు ఢిల్లీలో నుండెదరు. ఇది రష్యా అభిమతమునకు అనుగుణముగనే యున్నది. ఉత్తర దక్షిణ కొరియాల సహకారము అసాధ్య మనుచును. రష్యా 1947 లో తన సేవలను ఉపసంహరించుకొనునని అనే విధముగ అమెరికా కూడ తన సేవలను ఉపసంహరించుకొనవలెనని అపుడు కొరియా ప్రజలు ఇతరుల తోడ్పాటులేక తమ కష్టమైన ప్రభుత్వమును ఏర్పరచుకొనగలరని సూచించెను. అంతకు పూర్వము ఇట్టి చర్యకు అమెరికా సిద్ధముగనుండెను; కాని రష్యా ప్రతిపాదించుటవలన సైనిక ఉపసంహరణమును ఇతర సమస్యలనుండి వేరు చేయుటకు వీలుగాదని వాదించెను.

వాస్తవమునకు అమెరికా, రష్యాలు కొరియాను రెండుగ విభజించి, రెండుప్రాంతముల సంపర్కమును సాధ్యముగాకుండ చేసినందుకాలము ఐక్య కొరియా, అఖండ కొరియా జాతీయ ప్రజాస్వామిక ప్రభుత్వము సాధ్యముగాదు. రష్యా తన ప్రాంతమున కమ్యూనిస్టు రిపబ్లిక్‌ను స్థాపించినది. ఆ రిపబ్లిక్‌ను సంరక్షించుట కవసరమైన సైన్యమును తయారుచేసినది. రష్యా "యుద్ధము"ను కొరియా ప్రజలే నిర్వహింపగలరు కనుక రష్యాసేనల ఉపసంహారమున కెట్టి అభ్యంతరములు ఉండజాలవు. అంతేగాక దక్షిణ కొరియాయందలి కమ్యూనిస్టు పక్షములకు ఆయుధములనిచ్చి వ్యవస్థను కూడ ప్రోత్సహించి అమెరికా సర్వరచిన ప్రభుత్వమును కూలద్రోయుటకు కూడ ప్రయత్నించెను. యథార్థముగ నేడు అమెరికను సేనల ఉపసంహారము జరిగిన కొరియా మూడవస్థ కమ్యూనిస్టు వశము కాగలదు. అమెరికా ఐక్య కమ్యూనిస్టు కొరియాస్థాపనమును నివారించుటకు కొరియా విభాగమునే ప్రోత్సహించుట జరిగినది.

గత సంవత్సరము తిరిగి అమెరికా, రష్యా సంయుక్త సంఘము పని ప్రారంభింపవలెనని జపాను శరణు కోరిన 19 మాసముల తరువాత కూడ కొరియాలో ప్రజాస్వామిక ప్రభుత్వమేర్పడక పోవుట శోచనీయమని అమెరికా ప్రభుత్వ కార్యదర్శి జార్జ్ మార్షల్ పోవిలుంట్ విదేశాంగమంత్రిని హెచ్చరించెను. ఉభయులకు జరిగిన ఉత్తర ప్రత్యుత్తరములు పరిశీలించిన ప్రధాన సూత్రములలో భేదాభిప్రాయము కన్పించదు. పీరిరువురి నమ్మతిపై కొరియా సంయుక్త సంఘము తిరిగి పని ప్రారంభించెను. 1947 మే 13 నుండి ఆగస్టు ఆరంభమువరకు సంప్రతింపులు జరిపెను. కాని మరల ప్రతిష్టంభన మేర్పడెను. ఈ సంయుక్త సంఘము నిరుపయోగమని అమెరికా ప్రభుత్వ తాత్కాలిక కార్యదర్శి లోవెట్ ఆగస్టు 29 వ తేదిన ఈ సంఘమును 'రద్దు' చేసినట్లు ప్రకటించెను. అమెరికా కొరియాలో ఇంతవరకు అనుసరించుచున్న విధానము రష్యాను బలపరచుటకు మాత్రమే ఉపయోగపడినది. ఈ సమస్యను సమితికి నివేదించినను సమితిద్వారా తన విధానమునే అమలుజరుప యత్నించెను. కనుక నే సమితి నియమించిన ఉప సంఘము ఉత్తర కొరియాలో ప్రవేశింప వీలుగాదని రష్యా ఆంక్ష విధించెను. ఈ కమీషనును రష్యా బహిష్కరించినది. 1947 అక్టోబరులో సమితి కమీషను పంపుటకు నిర్ణయించినప్పటికి, నేటికి పరిస్థితియందు ఇట్టి మార్పు రాలేదు. ఆకమీషను నివేదికలను తయారు చేయుటను మించి సమస్యా పరిష్కారమున కేమియు చేయలేక పోయెను. కనుకనే రష్యా ప్రతినిధి ఆ కమీషన్‌ను రద్దు చేయవలెనని కోరెను. అట్లుగాక సమితి రాజకీయ సంఘము మొన్నటి సమావేశమునందు, దక్షిణ కొరియా ప్రభుత్వమును గుర్తించుటకు నిర్ణయము చేసెను. దీనివల్ల సమస్యమరింత క్లిష్టమగును. చైనావలెనే కొరియా కూడ జాతీయ, కమ్యూనిస్టురాజ్యములుగ విభాగమగుట తప్పనిసరి అగుచున్నది.

ఉత్తరకొరియా ప్రతినిధికిసమితి సమావేశములో పాల్గొను అవకాశ మివ్వవలసిందిగ చకస్లవేకియా ప్రతినిధి చేసిన ప్రతిపాదనను సమితి ఉపసంఘము నిరాకరించి దక్షిణకొరియా ప్రతినిధికి సమావేశమున పాల్గొనుట కవకాశమిచ్చినందున రష్యా-అమెరికా విభేదములు తీవ్రము కాగలవు.

మాస్కో ఒడంబడిక యందలి ధర్మకర్తృత్వ పరత

సంస్థాన కాంగ్రెస్‌పోటీ సంఘ కార్యవర్గం

జనార్దన రావుదేశాయ్ ప్రకటన

సికందరాబాద్, డిసెంబరు 9: హైదరాబాద్ సంస్థానం కాంగ్రెస్ పోటీ సంఘ అధ్యక్షుడు జనార్దన రావు దేశాయ్ గతరాత్రి తన కార్యవర్గమును ప్రకటించెను. అందులోని సభ్యులు. కె. వి. రంగారెడ్డి, కాళీనాథరావు వైద్యా, కె. హనుమంతరావు, సి. హనుమంతరావు, వినాయకరావు విద్యాలంకార్, కె. కిషన్‌రావు, డా॥ చెన్నారెడ్డి, పురిశ్చంద్ర హైదా, వి. భాస్కరరావు, రఘుజాగీర్దార్, జె. రామారెడ్డి గార్లు. కార్యవర్గంలోని ముస్లిం, క్రైస్తవ, హరిజన సభ్యుల పేర్లు తర్వాత ప్రకటింపబడును.

డా॥ పట్టాభిగారి అభిప్రాయం

సికందరాబాద్, డిసెంబరు 9: స్థానక దినపత్రిక 'దక్కన్ క్రానికల్' ప్రత్యేక విలేఖరివార్తనుబట్టి, సంస్థాన కాంగ్రెస్ పోటీ సంఘ స్థాపననుగురించి డా॥ పట్టాభి సీతారామయ్య పంతులుగారి అభిప్రాయము యీ కిందివిధంగా నున్నది.

"సంఘంలోని ఏ పైనా ఒక వర్గమునకు ప్రస్తుతమున్న కార్యవర్గంపట్ల అసంతృప్తిగా నుండేయెడల ఆ వర్గం సంఘం నుండి తొలగింపులు చేసుకొనవారు. సాధ్యమైనచో అది సంఘ నాయకత్వమును స్వాధీనం చేసుకొని సంఘంలోని అధిక సంఖ్యాకులు తన అభిప్రాయములకు అనుగుణంగా తిప్పుకొనవలెను."

హిందూమహాసభ కార్యదర్శి ఆగమనం

అఖిల భారత హిందూమహాసభ కార్యదర్శి అషుతోష్ మహారీ డిసెంబరు 10 శుక్రవారం సికందరాబాద్ వచ్చుచుండెను. ఆతను యిక్కడ ఉన్న 5 రోజులలోను మిలిటరీ గవర్నరు కలుసుకొనును. స్థానిక సభ కార్యవర్గ సమావేశంలో ప్రసంగించును. సంస్థానంలోని పరిస్థితులను స్వయంగా తెలుసుకొనుటకు గాను అతడు జిల్లాలలో పర్యటించునని తెలియుచున్నది.

హైద్రాబాద్‌విషయంలో జప్పుల్లా జోక్యం

సంస్థాన ప్రముఖుల ఖండన

హైదరాబాద్, డిసెంబరు 8: హైదరాబాద్ సంస్థానంలోని పరిస్థితులు నానాటికి అధ్వాన్నమై పోతున్నవనీ, భద్రతా మండలి జంటనే తన చర్య తీసుకొనవలెననీ జప్పుల్లాఖాన్ భద్రతా మండలి అధ్యక్షునకు వ్రాసిన లేఖ పూర్తిగా అబద్ధములతో కూడు కొనియున్నదని సంస్థాన ప్రముఖ ముస్లిం ఒకడు చెప్పెను. "సంస్థానంలో హిందువులు, ముస్లింలు అన్నదమ్ముల వలె సఖ్యంగా నున్నారు. ప్రజలకు మిలిటరీ ప్రభుత్వ నిష్పాక్షిక విధానంలో పరిపూర్ణ విశ్వాస మున్నది. అని అతడు చెప్పెను.

హైదరాబాద్ సంస్థాన పరిస్థితుల పై జప్పుల్లాఖాన్ "కనిపెట్టిన విషయము"ను గురించి సంస్థాన కాంగ్రెస్ అధ్యక్షులు స్వామి రామానంద తీర్థగారు విమర్శ చేయుచు "హైదరాబాద్ ప్రజలు తమ భవిష్యత్తు ఇండియాతోనే ఉన్నదనినిర్ణయించు కొన్నారు. ప్రపంచంలోని ఏ శక్తి కూడ వారిని యీ అభిప్రాయాన్నుండి మరలించలేదు" అని చెప్పెరి.

"భద్రతా మండలికి స్వేచ్ఛ, ప్రజాస్వామికం అనిన ఏ మాత్రం అభిమానమున్నా అది యిక ముందు హైదరాబాద్ విషయంలో జోక్యాన్ని చాలించి, దుర్మార్గమును అరికట్టవలెను. సంస్థానంలో ప్రశాంత పరిస్థితులు నెలకొనియున్నవి. ఎవరైనా సరే సంస్థానమునకు వచ్చి, విషయాలను వారి అంతట వారే స్వయంగా చూసుకొన వచ్చును. భద్రతా మండలి అధ్యక్షునకు జప్పుల్లాఖాన్ వ్రాసిన లేఖ, హైదరాబాద్‌లో కల్లోలానికి కారణ భూతులెవరో, పోలీసుచర్య జరుగుటకుముందు సంస్థానంలో జరిగిన వాటిలో పాకిస్తాన్ ఎటువంటి దుష్టపాత్ర నిర్వహించినదో, వెల్లడి చేసినది." అని రామానంద తీర్థగారు చెప్పిరి. (స్వ. వి.)

చరకుపంటపై సెస్సు వసూలు

మదరాసు డిశంబరు 9: మదరాసు ప్రభుత్వం వారు చరకు గడలపై సెస్సు వసూలు చేయుట గూర్చి ఆలోచించుచున్నారని తెలియుచున్నది. బహుశ యిది, పంట పండించు రయితుల వద్దకాక, చక్కెర ఫాక్టరీలకు చెరకు కొనే ఫాక్టరీయజమానుల వద్ద వసూలు చేయబడును.

'సింహళసభ్యత్వదరఖాస్తును భద్రతా మండలి పునరాలోచించాలి'

సమితి సర్వసభ్య సమావేశ తీర్మానం

పారిస్, డిసెంబరు 9: సింహళము సభ్యత్వమును గురించి భద్రతా మండలి వారు పునరాలోచించవలెనని సర్వ ప్రతినిధి సభవారు కోరిరి. సర్వ ప్రతినిధి సభలో సింహళము సభ్యత్వమునకు 41 మంది అనుకూలముగానూ, ఆరుగురు ప్రతికూలముగానూ వోటు చేసిరి. భద్రతామండలిలో ఒక్క రష్యా మాత్రమే ప్రతికూలించుట వలన సింహళము సభ్యత్వము తోసివేయబడియుండెను.

అసియాకు తగినంత ప్రాతినిధ్యములేదు

భారత ప్రతినిధి ప్రకటన

ప్యారిస్, డిసెంబర్ 8: ఐక్యరాజ్య సమితి సభ్యత్వమునకై సింహళం పెట్టిన దరఖాస్తును నేడు భారతదేశము సమర్థించెను. 'ఆసియాకును, ముఖ్యముగా సింహళమునైన పర్గికముగా ఏప్రాంతమునకు జెందియున్నదో ఏ ప్రాంతమునకును ఐక్యరాజ్యసమితిలో తగినంత ప్రాతినిధ్యము లేదు' అని భారతప్రతినిధి శ్రీ ఎస్. సి. సెటిల్వాడ్ గారు ఐక్యరాజ్యసమితిలో ప్రకటించిరి.

సింహళమునకు జనరల్ ఎసెంబ్లీలో స్థానమొసంగవలెనని కోరుచు ఆయన యిట్లనెను: "నేను పైని చెప్పిన కారణము వల్ల కలోనియల్ ప్రతిపత్తిని యిప్పుడే విసర్జించినట్టియు, విలక్షణమైన సంస్కృతి, విజ్ఞానము కలిగియున్నట్టి దేశమునకు నిరాలస్యముగా స్థానమొసంగుటవసరమైయున్నది. ఐక్యరాజ్యసమితిలో సింహళమునకు స్థానమొసంగిన యెడల సింహళముయొక్క అంతర్జాతీయ ప్రతిపత్తి హెచ్చుటమాత్రమే గాక, ఆసియాఖండములో యిప్పటికిని స్వాతంత్ర్యమునకై పెనులాడుచున్న దేశములవారికి ఆశ, ప్రోత్సాహము కలుగును. ఆ దేశములలో నసేకము సింహళమునకు చేకూరిన ప్రతిపత్తి చేకూరవలెనని అపేక్షించుచున్నవి. సింహళమునకు ఐక్యరాజ్యసమితిలో సభ్యత్వము చేకూరుటకు తమకును దానిలో సభ్యత్వము చేకూరుటకు నాందియని అని భావించుచు."

పోలిష్ ప్రతినిధి సింహళ సభ్యత్వము విషయమై మాట్లాడుచు, తాను సింహళం దరఖాస్తుకు ప్రతికూలముగా వోటు చేయునని, కాని తనవోటు సింహళ ప్రజలకు ప్రతికూలముగా నుండదని చెప్పెను. ఐక్యరాజ్యసమితి సభ్యత్వము వహించుటకు సింహళమునకు యెట్టి అర్హతలు కలవో అట్టి అర్హతలే కలమంగోలియావంటి దేశములయెడల పశ్చిమ రాజ్యముల కూటమి నిచక్షణ జూపుటకు తా నెన్నడు అంగీకరింపడనెను.

అమెరికా ప్రతినిధి ఆస్ట్రియా, ఎయిర్ యిటలీ, ఫిన్లాండు, పోర్చుగల్, ట్రాన్స్‌జోర్డన్, సింహళములకు సభ్యత్వమునొసంగుటకు అనుకూలముగా ప్రసంగించెను. సభ్యత్వము వహించుటకు తగిన యోగ్యతలు ఈదేశములపున్నవని ఆయన చెప్పెను. రుమేనియా, హంగరీ, బల్గేరియాలు పంధి పత్రములయందలి షరతులను అమలు చేసియుండెనని, ముఖ్యముగా ప్రజా ప్రతినిధి ప్రభుత్వ హక్కులు సంగుమరతులను అమలు చేసెననితన కు రూఢియైన యెడల ఆ దేశముల సభ్యత్వములనుగూడ తాను బలపరుచునెను. ఈ 7 దేశముల సభ్యత్వ దరఖాస్తులను బర్మా ఫిలిప్పైన్సు ప్రతినిధులుగూడ బలపరిచిరి. (ఈ 7 దరఖాస్తులను రష్యా భద్రతా సంఘములో 'వీటో' చేసెనని పాఠకులకు తెలిసియే యున్నది.)

ఇప్పుడు సభలో చర్చింపబడుచున్న తీర్మానములు 'భద్రతాసంఘమువారు తమ మనస్సు మార్చుకొని ఈ 7 దేశముల దరఖాస్తులను అంగీకరింపవలెను' అను సలహా రూపమున నున్నవి. యుక్రెయిను ప్రతినిధి ప్రసంగించుచు భద్రతాసంఘమునసు మార్చుకొనుటకు యిట్టి తీర్మానములు ఉపకరించవలెను. భద్రతాసంఘం మైనారటీల సర్వస్వాతంత్ర్య హక్కులను గౌరవించేయుసంస్థ యనెను. కొన్ని దేశముల సభ్యత్వమునకు అనుకూలముగాను, కొన్ని దేశముల సభ్యత్వమునకు ప్రతికూలముగాను పాశ్చాత్యరాజ్యములు వోటుచేసి కొందరి యెడల అభిమానము, కొందరి యెడల విచక్షణను చూపుచుండెనని ఆయన చెప్పెను.

ఐక్యరాజ్య సమితిలో సింహళమునకు సభ్యత్వ మొసంగవలెనను ప్రతిపాదనమును సయాము ప్రతినిధి బలపరిచెను. అనేక శతాబ్దములుగా సింహళమునకు సయామునకు మిత్ర బంధములు, మత బంధములు యేర్పడియుండెనని, సయాము నందువలె సింహళములో గూడ బౌద్ధమతము శాంతికి కారణ భూతమయ్యెనని, సింహళ ప్రజలు శాంతి కాముకులని ఆయన చెప్పెను. అదిగాక సింహళము సర్వస్వతంత్రరాజ్య మయ్యెనెను. పెంపు చేయగలందులకును, ఐక్యరాజ్య సమితి క్రాళిక యందలి యితర సిద్ధాంతులను, ఉద్దేశ్యములను నెరవేరుటకు తోడ్పడ గలందులకును సింహళమును వెంటనే సమితిలో చేర్చుకొనవలెనని కోరెను.

చైనా ప్రతినిధి గూడ సింహళ సభ్యత్వ దరఖాస్తును బలపరిచెను. సమితి సభ్యత్వమున కుండ వలసిన అర్హతలన్నియు సింహళమున కుండెనని. సింహళమును సమితి సభ్యురాలుగా చేర్చుకొనుట వల్ల ఆసియాఖండ మహా కుటుంబ సభ్యత్వము విస్తరింప బడిన దగునని. సింహళమునకు సభ్యత్వ మొసంప వలెనను ప్రతిపాదనకు అనుకూలముగా 41రు వోటు చేసిరి. ప్రతికూలముగా 6గురు వోటు చేసిరి.

ఉత్తర అట్లాంటిక్ ఒడంబడికకు సన్నాహాలు

వాషింగ్టన్, డిసెంబరు 8: బ్రసెల్స్ ఒడంబడిక చేసికొని యుండిన బ్రిటను, ఫ్రాన్సు, బెల్జియం, హాలెండ్, లక్సెంబర్గు దేశములు అమెరికా కెనడాలతో చేరి ఉత్తర అట్లాంటిక్ ఒడంబడిక సాధించుటకుగాను చర్చలు జరుపగలందులకు శుక్రవారంనాడు ఇక్కడ సమకూడ నున్నట్లు అమెరికా తాత్కాలిక విదేశాంగ కార్యదర్శి నేడు విలేఖరులతో చెప్పెను.

ఈ ఒడంబడికకు చెందిన అనేక అంశములపై పైన చెప్పిన అయిదు దేశములకును ఏకాభిప్రాయము కలిగినట్లు నవంబరు 26 న అమెరికా ప్రభుత్వమునకు తెలుపబడినట. అయితే ఈ ఒడంబడికలో చేరవలసినదిగా అమెరికాకు ఇంతవరకును పిలుపు రాలేదు. శుక్రవారము సాయంత్రము పై అయిదు దేశముల ప్రతినిధులును తమసూచనలు ప్రకటించవచ్చును. ఆ తరువాతి ఒడంబడికను గురించి చర్చలు ఆరంభమగును.

నాన్‌కింగ్‌కు ఉత్తరంగా భీషణసమరం

(1-వ పేజి తరువాయి)

యాంగ్‌ట్సీనదికి ఉత్తరంగా 20 మైళ్ల లోఉన్న కియాంగ్సెన్‌లోని ప్రభుత్వ రక్షకదళాన్ని కమ్యూనిస్టులు పూర్తిగా విధ్వంసమొనర్చినారు. ఆ దళాన్ని కాపాడుటకు పంపబడిన ప్రభుత్వసైన్యాలు సమయానికి చేరుకోజాలకపోయినవి.

యాంగ్‌ట్సీ నదిపొడుగునా రక్షణ

యాంగ్‌ట్సీనది దక్షిణతీరంలో 220 మైళ్ల పొడుగున వరుసగా గస్తీలను నాంకింగ్-పాంఫై రక్షణసైన్యం నిలుపుచుంది. కమ్యూనిస్టులు రహస్యంగా నదిని దాటి ప్రవేశించుటకు వీలులేకుండా ఈ చర్య తీసుకొనబడినది.

ఉత్తరచైనాలో పీపింగ్-టింట్సిన్—టాంగ్‌షాన్ నగరాలమధ్య జనరల్ ఫూ చోయీ నాయకత్వంకిందఉన్న ప్రభుత్వ సైన్యం కమ్యూనిస్టు తాకిడికి తాళలేక క్రమక్రమంగా నీరసించుచున్నది. పీపింగు నగరానికి 30 మైళ్లలో చోషీన్ వద్ద కమ్యూనిస్టులు ఈ సైన్యాన్ని ఎదిరించినారు. టంగ్‌షాన్‌నగర ప్రాకారానికి 200 గజాలలో ఉన్న అన్ని గృహములూ ధ్వంసం చేయాలని ప్రభుత్వ సైన్యాధికారులు నిశ్చయించినట్లు తెలియుచున్నది. తూర్పు హోపే రాష్ట్రంలో ఫెంగ్‌జెక్ వద్ద (పీపింగ్‌కు 40 మైళ్లు) కమ్యూనిస్టుబలాలు కేంద్రీకరించ బడుచున్నవి.

సైన్యాన్ని విసర్జించినవారికి మరణదండన సూచన

ప్రస్తుత క్లిష్టపరిస్థితిలో కర్తవ్యము విసర్జించు సైనికాధికారులకు, ప్రభుత్వోద్యోగులకు మరణదండన విధించవలెనని చీనా శాసనసభ యువాన్‌లోని 75 మంది సభ్యులు నేడు ప్రభుత్వానికి సూచించినారు. అట్లు విసర్జించినవారి సంపదను సైనికులకు పంచి యివ్వవలెనని కూడా వారు సూచించిరి.

షాంఘైకి అమెరికన్ నావికుల రక్షణ

షాంఘై, డిసెంబరు 8: షాంఘై నగరంలో ఎట్టి అరాచకానికి అవకాశాలివ్వకుండుటకు అమెరికన్ నావికులు ట్సింగ్‌టావో వచ్చుచున్నట్లు అమెరికన్ వర్గాలవల్ల వార్త తెలియుచున్నది. కాని అధికారరీత్యా వార్త స్థిరపడలేదు. ఈ వార్త ఫలితంగా ఇక్కడ మోటార్లఘటి విలువచేయు వస్తువుల ధరలు నూటికి 25 వంతులు పెరిగినవి.

అమెరికా ఆర్థిక సహాయ నిర్వాహకుని చీనా ప్రయాణం

లండన్, డిసెంబరు 8: అమెరికా ఆర్థికసహాయ కార్యక్రమ నిర్వాహకుడు పాల్ హాఫ్‌మన్ నేటి రాత్రి ఇక్కడ బయలుదేరి చీనా వెళ్లుచున్నాడు.

పెంగ్పూసుచౌలమధ్య హోరాహోరీయుద్ధం

5 లక్షల సైనికుల ప్రతిఘటన

నాంకింగ్, డిసెంబరు 8: చైనారాజధాని నాంకింగ్ పరిసరములలో జరుగుచున్న భయంకర యుద్ధములో పాల్గొనుటకు జనరలిసిమో చాంగ్‌కైషేక్ 40 వేల మొదలు 60 వేల సంఖ్యాబలముగల అదనపు సైన్యమును పంపవలెనని విశ్వసనీయమైన వార్తలు తెలుపుచున్నవి.

నాంకింగుకు ఉత్తరమున 100 మైళ్లలో వున్న పెంగ్పూనగరమునకు సుచౌనగరమునకు మధ్య దాదాపు 5 లక్షలమంది కమ్యూనిస్టు సైనికులు, ప్రభుత్వసైనికులు హోరాహోరీగా యుద్ధము సాగించుచున్నారు. ప్రభుత్వము, కమ్యూనిస్టులు పరస్పర విరుద్ధమైన విజయప్రకటనలు చేయుచుండుటచే యుద్ధపరిస్థితి అగోచరముగ కనిపించుచున్నది. (అ. యు. ప్రె.)

ప్రభుత్వసేనలపునర్నిర్మాణం

తూర్పుచైనాసేనాని ప్రయత్నము

పెంగ్పూ, డిసెంబరు 8: తూర్పుచైనా సేనాధిపతి జనరల్ ల్యూషి ప్రభుత్వసేనల పునర్నిర్మాణకార్యక్రమమునకు తయారుచేయుటకు షుషీన్‌నగరమునకు వచ్చెను. షుషీన్‌కు పైర్వతి దిశన జరుగుచున్న తీవ్రయుద్ధములో ఈపునర్నిర్మితి ప్రభుత్వసేనలు పాల్గొనగలవు.

ప్రభుత్వసేనలకు చెందిన 12 వ దళము పెంగ్పూనగరమున వాయవ్యముగ ఇప్పటికి రెండువారములనుండి సాగుచున్న కమ్యూనిస్టు చక్రబంధమును భేదించిన దనునాడ్తవలుపడిన వెంటనే ఈసేనాని షుషీన్‌కు బయలుదేరి వచ్చెను. 12 వ దళము జనరల్ లి ఈన్-నీన్ అధ్వర్యమున పోరాడుచున్న మరొక ప్రభుత్వ సైనికదళముషుషీన్ నకు కలసికొన గలిగినది.

బొంబాయి రేవు పనివారి సమ్మె

మూడవ రోజు

బొంబాయి, డిసెంబరు 9: బొంబాయి పనివారిసమ్మె మూడవరోజు సాగినది. 1500 మందికి పైగా పనివారు సమ్మె చేయుచున్నారు. విక్టోరియా, ప్రిన్సెస్ డాకులు పని చేయుటలేదు. అలెగ్జాండ్రా డాకులో మాత్రము మూడు అంచెల మీదకు పని మామూలుగానే సాగుచున్నది.

గతరాత్రి మణిబెన్ కారా అధ్యక్షతను జరిగినసభలో, ఎన్నికయిన 8 మంది నాయకులును విడుదల అగువరకు సమ్మె సాగించుటకు నిర్ణయించబడెను. ఈ సభలో పాల్గొన్నవారిలో మరి అయిదు రేవు పని వారి సంఘముల ప్రతినిధులు, అవసరమైనచో తాముకూడా సమ్మెను బలపరతుమని వాగ్దానము చేసిరి.

1800 మంది తాత్కాలిక పనివారలతో పని సాగిపోవుచున్నదనియు, పనిలోనికి రానిపేర్లు, నిన్న ప్రకటించినట్లు కొట్టివేయకపోయినను, మరొక విధముగా వారిని శిక్షింతుమని పోర్టు ట్రస్టు అధ్యక్షుడు భిడే చెప్పెను.

సర్దారు వల్లభాయిపటేలుతో మాట్లాడుటకు "అవసర సంఘాధ్యక్షులు" మణిబెన్ కారా నిన్నరాత్రి ఫ్రాంటియర్ మెయిలులో ఢిల్లీకి బయలుదేరెను.

ఆహారధాన్యాల కొరత

1 వ పేజి తరువాయి

లఆహారపదార్థాలను దిగుమతిచేసినది. డిశంబర్ 3,81,000 టన్నులు దిగుమతి కాగలవని అంచనా వేయబడినది. అందులో 57,400 టన్నులు నవంబర్‌లోనూ, 55,900 టన్నులు డిసెంబర్‌లో. డిసెంబర్‌లో అమెరికా 1,59,000 టన్నులను ఆస్ట్రేలియా 93,200 టన్నులనూ, ఆస్ట్రేలియా 51,700 టన్నులనూ పంపునని తెలుస్తున్నది.

మొత్తంమీద 1949 సం॥లో ఆహారధాన్యాల దిగుమతికై ఇండియా 100 కోట్ల రూపాయలను ఖర్చుపెట్టవలసి వస్తుందని అంచనా వేయబడినది.

రష్యానుండి యూదుల కాయుధములు రాలేవట

సోవియట్ యూనియన్ నుండి ఇంతవరకూ ఒక్క రైఫిల్ గానీ, ఒక్క తూటా గానీ, ఒక్క రివాల్వర్ గానీ యూదులకు తమకు చేరలేదని ఇస్రాయిలీ రక్షణశాఖ మంత్రి మోషే స్నెర్సాక్ నేడు పారిస్‌లో ప్రకటించెను.

తమకు ఒకే తూర్పు యూరప్ రాజ్యమునుండి, అనేక పశ్చిమ యూరప్ రాజ్యాలనుండి చాల ఆయుధ సామగ్రి చేరినదనీ, పాలస్తీనాలో ఇసివరకెప్పుడూలేని శాంతి సూచనలు తోచుచున్నదనీ కూడా అతడు ప్రకటించెను.

ట్రాన్స్‌జోర్డాన్ రాజు పాలస్తీనాలో పర్యటన

ట్రాన్స్‌జోర్డన్ రాజు అబ్దుల్లా తన సైన్యములతోనూ, తన సేనల బ్రిటిష్ అధికారి గ్లబ్ పాషాతోనూ పాలస్తీనాలోని హెబ్రాన్ ప్రాంతములో 8 రోజులపాటు పర్యటించుటకు బయలుదేరుచున్నాడని వార్తలు తెలుపుచున్నవి.

2 నెలక్రింద గాజాలో ఏర్పడిన "అఖిల పాలస్తీనా అరబ్ ప్రభుత్వము"ను కొత్త ప్రకటనచేయుము, పాలస్తీనాను ట్రాన్స్‌జోర్డన్‌లో కలిపి వేయవలెనను తీర్మానమును ఖండించెను. ఈ తీర్మానము [illegible] ప్రభుత్వము ప్రకటించెను.

యూదుల ఆరోపణ

బ్రిటనులో తగురీతి వివిధరకముల ఆయుధసామగ్రిని అరబ్ సేనలు యూదులపైకి ప్రయోగించుచున్నారనీ, ఆయుధములనే కాక బ్రిటన్ తన యుద్ధ [illegible] కిస్తున్నదనీ ఇస్రాయిలీ ప్రభుత్వము నేడు తీవ్ర ఆరోపణలు గావించెను.

మదరాసు ధరలు

మదరాసు, డిసెంబరు 9:

వేరుసెనగ: (591 పౌ 1-కి ఎక్సు కోస్తాగిడ్డంగులు) సెషీన్ (సీల్సుటాక్సుతో సహా) బజారు రు. (బాత్తిది) (పాతిది) రు. 143, 145

వేరుసెనగనూనె: ఎక్సుపెల్లర్ (టాల్‌కోల్) (సీల్సుటాక్సుతోసహా) రు. 212-0-0 (గ్యారంటీ)

ఆముదం బజారుడెలివరీ ఎక్సుపెల్లర్ ఇంగ్లీషుకొండి 500 పౌనులు కలది మొదటిరకం రు. 365-0-0 (మంచిరకం)

టెంకాయనూనె (39 పౌను గల డబ్బా) రు. 33-0-0

బంగారు-వెండి పెటి మార్కెట్టు

1 గంటకు సరకు 1-కి ఎక్సైజు బొమ్మ సీల్సుటాక్సుతో సహా రు 75 6 0 పెట్లా

బంగారు తులం 114 4 0 మూసబంగారు 112 4.0 సిసువెండి తులం 100-కి (రెడి) 177-0 0 వెండి తులం 1 13-0

సంచదార

"కాన్పూరు" (2 అందరు) రు 95-0 0
100-0 0

బూరా (25 పౌన్లు) రు. 11-8-0

కలకండ (25 పౌన్లు) రు. 15-4-0

న్యూయార్కు దూది

న్యూయార్కు, డిసంబరు 8:

డిసెంబరు వాయిదా ధరలు

నేటి ప్రారంభం	జెల	32 36
నిన్న		32 41
ముగింపు	జెల	32 29
నిన్న		2.31

చెరకు ధరల నిర్ణయం

మదరాసు ప్రభుత్వంవారు చెరకుగడల కనీసపు ధరలు నిర్ణయించిరి. 100 టన్నుల పైగా పిండగల ఫాక్టరీలందు పయోగించేందుకు కొనే చెరకు గడలకు టన్నురూ 46 కనీస ధరగను, 100 టన్నులకు తక్కువ శక్తిగల ఫాక్టరీలందుపయోగించే చెరకునకు కనీసధర రూ 42 (టన్ను)గను నిర్ణయించిరి.

ఈ ధరలు 1948 డిశంబరు 1వ తేదీ నుండి ఏప్రిలు 15 వరకు అమలు నందుండును.

గవోక్వెల్
ఉన్నిపెరంకు గుండులోగుణము
ఈశ్వరపార్కు, రాజమండ్రి

ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్.
హెడ్డాఫీసు: మద్రాసు.
లోకల్ ఆఫీసులు:
ఎస్‌ప్లనేడ్, ఎగ్మూరు, ట్రిప్లికేన్, మౌంట్ రోడు, రాయపేట, మైలాపూరు, త్యాగరాయనగరు: పురశువాకం, రాయపురం, మద్రాసు ప్రెసిడెన్సీలో అన్ని ముఖ్యమైన తావులందును, బొంబాయిలోను బ్రాంచీలు సబ్ ఆఫీసులు కలవు.
జారీచేసి. చందాచెసిన
మూలధనము రు. 72,00,000
అడిగబడిన మూలధనము రు. 58,00,000
రిజర్వుఫండ్ రు. 62,00,000
అన్నిరకముల బ్యాంకింగువ్యాపారము చేయబడును.
ఎ. గోపాల అయ్యర్,
కార్యదర్శి.

ఎరుపు, తెలుపు, పసిమి, చురుకుగల తీపి కునుమవ్యాధులను ఖండించును. సీసా రు 2-4/ భోజనపానమునకు చందిని అత్తరు సీసా రు.1/- పోస్టేజి ప్రత్యేకం. వి. ఇ. ఎం. అండ్ కంపెనీ, ఆయుర్వేదసమాజం, పెరిదేవీ, నెల్లూరుజిల్లా ఫ్రాంటి - వి. వీరు పెంచదగినది [illegible]

టెండరు

ఏలూరు మునిసిపాలిటీ, ఏలూరు.

ఈ క్రింది వస్తువులు మునిసిపాలిటీకి సప్లయిచేసే నిమిత్తం (ఎఫ్. ఓ. ఆర్. ఏలూరు) కొటేషనులు కమీషనరుగారికి 14.12-1948 లోగా పంపుకొనవలసినదిగా కోరబడుచున్నది.

(1) 10 పైపులైటర్లు (ప్లాంఢర్డు మేక్)
(2) 1 డూప్లికేటర్ మెషీను.

కమీషనర్.

జిల్లా న్యాయమూర్తిలగు శ్రీ ఎ. యి. పింటో దంపతుల సమక్షము
రాజమండ్రి శ్రీ రామా టాకీస్‌లో
11-12-48 శనివారము రాత్రి 9-30 గంటలకు
ప్రపంచమాయ (నాటకము)
ఎస్. ఎస్. రాజేశ్వరి - సుందరాంగుడు - మిస్ ఎం. ఎస్. విజయాళ్ - రాజకుమారి - వి. విజయాళ్ - సేట్ & సుమతి - కె. ఎస్. కన్నయ్య - పిచ్చివాడు.
వి. ఇందిరా - హార్మోనియం & పాట.
వి. ఇందిరా



స్వతంత్రభారతంలో అల్పసంఖ్యాకుల భాషా సంస్కృతుల రక్షణ

దీర్ఘచర్చానంతరం 23 పక్షాలకు రాజ్యాంగపరిషత్తు ఆమోదం

న్యూఢిల్లీ, డిసెంబరు 8: భారతదేశంలోని అల్ప సంఖ్యాక వర్గాలకు విద్యాసంస్కృతులు అభివృద్ధి చేసుకొనుటకు తగిన హక్కుల నిచ్చుటకు, తమ భాష, లిపి, సంస్కృతులను నిలుపుకొనుటకై వారికిగల హక్కులను రక్షించుటకు భారత రాజ్యాంగ ముసాయిదాలో ప్రతిపాదించబడిన అంశమును భారత రాజ్యాంగ పరిషత్తు నేడు ఆమోదించినది.

ఆ అంశం ఈ విధంగా నిర్దేశిస్తున్నది: "భారత దేశంలో నివసిస్తున్న ప్రజలలో ఒక ప్రత్యేక భాష, లిపి లేక సంస్కృతి కలిగివున్న వర్గాలు వాటిని నిలబెట్టుకొను హక్కును కలిగిఉన్నారు. ప్రభుత్వముచే నిర్వహించ బడుచున్న, లేక ప్రభుత్వ సహాయమును స్వీకరించుచున్న విద్యాలయములలో భారతీయ పౌరులు జేయుటకు వారి జాతి, కుల, మత, భాషా భేదములు అడ్డుపెట్టజాలవు. ప్రత్యేక భాషలేక మతముకలిగిన అల్పసంఖ్యాక వర్గము లన్నిటికి తాము కోరినవర్తలో విద్యాలయములను స్థాపించి నడుపుకొను హక్కు గలదు. అట్టి అల్పసంఖ్యాక వర్గములచే నిర్వహింపబడిన విద్యాలయములను ప్రభుత్వము మిగిలిన విద్యాలయములవలెనే పరిగణించి సహాయము చేయును. కాని, అల్పసంఖ్యాకులు నిర్వహించుట నొక దోషముగా పరిగణింపరు."

(ఈవిషయమై జరిగిన చర్చా వివరములు పొట్టి నిన్నటిపత్రికలో ప్రకటింపబడినవి.)

ప్రత్యేక భాష, లిపి కలిగిన అల్పసంఖ్యాక వర్గపు విద్యార్థులు తగినంతమంది ఉన్నయెడల వారికి ఆ భాషలోనే ప్రాథమిక విద్యాబోధన చేయువలెనన్న జమ్షెడ్ లారీగారి సవరణ, తీవ్రమైనచర్చ జరిగిన పిదప త్రోసివేయబడినది. ప్రాథమిక విద్యాబోధనము మాతృభాషలోనే జరగవలెనని సర్వత్రా అంగీకరించబడినది కనుక దానిని ప్రాథమిక హక్కులలో చేర్చనక్కరలేదని డా॥ అంబేద్కర్ సవరణను నిరాకరించెను.

లారీగారి సవరణను బలపరచుచూ బేగం ఐజాజ్ రసూల్, మిహిర్లాల్ చట్టోపాధ్యాయ, ఆర్. కె. సిధ్వా, జైపాల్ సింగ్ గారు మాట్లాడిరి. పులైనంగారు ముసాయిదా అంశమునే బలపరచుచూ అల్పసంఖ్యాకులు అధికసంఖ్యాకులలో కలిసిపోవలసినదేనని, అయితే అది క్రమముగా జరగవలెనని, ఆ విధముగా జరుగుటకు తగినన్ని సౌకర్యాలు ముసాయిదా అంశంలో ఇవ్వబడినవని చెప్పెను. విశ్వనాథదాస్ గారు ముసాయిదాలో కొన్ని అంశాలను ప్రతిఘటిస్తూ, అన్ని అల్పసంఖ్యాక వర్గాలకూ స్వభాషలలో విద్యా సౌకర్యాలు ఏర్పరచుటం కష్టమని అన్నారు. మతాన్ని బట్టి, భాషనుపట్టి సంస్కృతి భేదించదని చెప్పి దానికి ఉదాహరణగా ఆంధ్ర, తమిళ దేశాలలోని ముస్లిములను పేర్కొన్నారు.

రష్యా దృష్టాంతం

అకోశన్ గారు ముసాయిదా అంశాన్ని ప్రశంసిస్తూ, అల్పసంఖ్యాక భాషా లిపుల సంరక్షణకు అది చాల అవసరమని అన్నారు. రష్యా ప్రభుత్వంవలె భారతప్రభుత్వం కూడా అన్ని భాషలకు, లిపులకు అవకాశంఇచ్చి కాపాడవలెనే గాని దేవనాగరి లిపిని సర్వత్రా ప్రచారంచేయుటకు కర్తులు నూరకూడదు.' అని ఆయన అన్నారు.

లిపులేని భాషలనుకూడా ప్రభుత్వం నిలపవలెనని ఆయనఅన్నాడు.

సంయుక్తరాష్ట్రాల ప్రధాని గోవింద వల్లభ పంత్ గారు మాట్లాడుతూ ప్రాథమికవిద్య అంటే ప్రారంభమాత్రాలను స్వల్పవిషయాలను బోధించుటమేకదా అది అందరికీ అర్థమయేభాషలో చెప్పవే చాలునని అన్నారు. ఆయన తన రాష్ట్రంలో హిందీ, ఉర్దూలకున్న స్వల్ప భేదాన్ని దృష్టిలో ఉంచుకుని పరిగణించాలని చెప్పెను. మరొకసారి మోహనీగారు మాట్లాడుతూ ప్రజలు ప్రభుత్వం భిన్నభాషలలో ప్రాథమిక, సెకండరీ విద్యలను బోధించినప్పుడు భారతప్రభుత్వం మాత్రం ఎందుకు చేయలేదని ప్రశ్నించెను. టర్కీ సామ్రాజ్యము భాషాసమస్య మీదనే విచ్ఛిన్నమైపోయినదనీ, ఇండియాకూడా అవిధంగానే చేయప్రయత్నిస్తే ప్రభుత్వం నెలకొల్పి టందు స్థిరమనీ ఆయన అన్నాడు.

కుంజ్రూ విజ్ఞప్తి

లారీగారి సవరణను ఆమోదించవలెననీ, అల్పసంఖ్యాకులపట్ల న్యాయమును, ఔదార్యమును, సహనమును ప్రదర్శింపగోరితే అపని చేయువలసి ఉంటుందనీ, పండితహృదయనాథకుంజ్రూగారు విజ్ఞప్తి చేసిరి. అల్పసంఖ్యాకులకు ఈహక్కు ఇవ్వకూడదనేవారు, యూరపులో అటువంటి పైఖరివలన కలిగిన పరిణామాన్ని గమనించటం మంచిది. ఈవిషయంలో భారతప్రభుత్వం సోవియట్ ప్రభుత్వాన్ని అనుసరించవలెను. సోవియట్ ప్రభుత్వం తమ యూనియన్‌లోగల వివిధ జాతీయ భాషలను ప్రోత్సహించటమే కాక లిపులు లేని భాషలకు లిపులనుకూడా నిర్మించినది. భారతముస్లింలు తమ పిల్లలకు స్వభాషలో ప్రాథమికవిద్య నేర్పవలెనని కోరటం దురాశే కాదు." అని ఆయన అన్నాడు.

కుంజ్రూగారు మాట్లాడుతుండగా చాల పార్లు ఆయనకు సభ్యులు అడ్డుతగిలిరి. పండిత తాకూర్దాస్ భార్గవాగారు మాట్లాడుతూ అసలు కోరికను ఎవ్వరూ కాదనరనీ, అయితే దానిని ప్రాథమిక హక్కులలో చేర్చకూడదనీ అన్నారు. దానికి కుంజ్రూగారు జవాబిస్తూ ఈప్రతిపాదనను 'ప్రభుత్వవిధాన సూచక సూత్రములలో' (డైరెక్టివ్ ప్రిన్సిపుల్స్) లో చేర్చితే చాలునని అన్నారు.

అంబేద్కర్ జవాబు

ముసాయిదా కర్తల సంఘాధ్యక్షుడు డా॥ అంబేద్కర్ చర్చకు ఈ కింది రీతిగా జవాబిచ్చెను:

"అనంతశయనం, తాకూర్దాస్ భార్గవాగార్ల సవరణను నేను స్వీకరిస్తున్నాను. ముసాయిదా కర్తలసంఘం ఈ అంశపు తొలి స్వరూపాన్ని మార్చినట్లు కొందరు సభ్యులు ఆరోపించిరి. ప్రస్తుతం అంశంలో ఉన్న అల్ప సంఖ్యాకవర్గం అన్నపదం ఏ ప్రాంతంలోనైనా ఉండగల సాంస్కృతిక అల్ప సంఖ్యాకవర్గాలను అన్వయించేట్లుగా ముసాయిదా సంఘం మార్చినది. అంటే బొంబాయివచ్చి ఉండే మద్రాసీలు, బెంగాలుకుపోయి ఉండే మరాఠీలు, ఇటువంటి నానందరుకూడా ఈ అల్ప సంఖ్యాకులుగా పరిగణింపబడెదరు. వీరికి రక్షణలేనిచో వారు స్వప్రాంతీయులలో తిరిగి ఎన్నటికీ కలిసిపోలేరు. ఈ అంశం నిర్ణయించేదల్లా, అల్ప సంఖ్యాక వర్గం ఏదయినా, తమభాషను కాపాడుకోదలచుకుంటే స్థానిక ప్రభుత్వం దానికి ఆటంకం కలిగించరాదనే. ఆ వర్గపు భాషను పోషించే బాధ్యత స్థానిక ప్రభుత్వానికి లేదు.

లారీగారి సవరణ విషయం అల్ప సంఖ్యాకుల పిల్లలకు ప్రాథమిక విద్యాబోధన స్వభాషలోనే చేయవలెనన్న అంశాన్ని రాజ్యాంగంలో చేర్చవలెనని ఆ సవరణ కోరుకున్నది. స్వభాషలో ప్రాథమిక విద్యాబోధన చేయవలెనన్న దానికి ఎవ్వరూ ప్రతిఘటించరు. దానిని రాజ్యాంగంలో చేర్చవలెనన్న అంశమే వివాదగ్రస్తమైనది. ప్రాథమిక హక్కులలో ఆ అంశాన్ని చేర్చితే అది కోర్టులలో నిర్ణయానికి కూడా వెళ్లటానికి అవకాశం ఏర్పడుతుంది. తగినంతమంది విద్యార్థులున్నదీ లేనిదీ, న్యాయస్థానం ఏ విధంగా నిర్ణయించగలదు? అందువలన సవరణ అంగీకారయోగ్యం కాదు."

సమావేశం ముసాయిదా అంశాన్ని అంబేద్కర్ స్వీకరించిన సవరణలలో ఆమోదించినది. లారీగారి సవరణ వీగిపోగా వోట్లను లెక్కించవలెనని (డివిజన్) ఆయన సవాలు చేసెను. 2 వ సారి వోట్లు లెక్కించి సవరణ వీగిపోయినదని అధ్యక్షుడు నిర్ణయించెను. వోటింగుకు ముందు అనేకమంది సభ్యులు మాట్లాడ కోరగా అధ్యక్షుడు అనుమతించలేదు.

సభ నేటికి ముగిసినది.

హత్యజరిగిననాడు తానుఢిల్లీలోలేనని ఆప్టేవాదంసరిగాలేదని దఫ్తరీవిమర్శ

కుట్రతో సావర్కర్‌కు సంబంధం ఉన్నట్లు సాక్ష్యంగలదని ప్రాసిక్యూషన్ తరపున వాదం

న్యూఢిల్లీ, డిసెంబరు 8: గాంధీజీ హత్యకేసులో నేడు దఫ్తరీగారు ప్రాసిక్యూషన్ వాదమును కొనసాగించిరి. నేడు న్యాయస్థానమునకు మదన్‌లాల్ అనారోగ్యముతో రాలేదు.

ఆప్టే జనవరి 30, 31 తేదీలలో బొంబాయిలో ఉన్నట్లు చెప్పుచున్నాడు. బొంబాయినుంచి ఒకతంతి పంపినట్లు, జమ్నాదాస్ మెహతాగారిని బొంబాయిలో దర్శించినట్లు చెప్పుచున్నాడే కాని బుజువు చేయలేదు. మెహతాగారిచే సాక్ష్యమిప్పించలేదు ఆదినాలలో బొంబాయి సమీపంలో రైళ్లలో తిరిగినట్లు చెప్పుచూ ఎనిమిది రైలు టిక్కెట్లను చూపుచున్నాడు. కాని అవి రైలుస్టేషన్లలో గేట్లగద్ద తీసుకొనబడినవి. అవి తనవద్దకెట్లు వచ్చినవో తెలుపలేదు. వాటిని చేర్చుటలోనే అతనికి ఏదో ఉద్దేశమున్నట్లు స్పష్టపడుచున్నది. కర్కారే చూపుచున్న 13 టిక్కెట్లనుగురించికూడా ఇదే చెప్పవలసియున్నది. టిక్కెట్లు జనవరి 31-వ తేదీవి అతరువాతవి, ఆప్టే కర్కారేలు 30 వ తేదీని ఢిల్లీలోఉండి, 31 వ తేదీని విమానంలో వచ్చినట్లయితే ఈ టిక్కట్లు చూపచ్చునుగదా, అందువలన వీరు ఢిల్లీలో లేరని బుజువగుటలేదు.

గాడ్సే ఫోటోతోసహా ఒకలేఖను తనకు బొంబాయికి పంపినట్లు చెప్పుచున్నాడు. ఇతరులకు పంపబడిన ఫోటోలను పోలీసులు అపహరించినారని చెప్పుచున్నాడు. అయినచో ఆ యితరులను పిలిచిన సాక్ష్యమిప్పించవచ్చునుగదా. ఆప్టే అట్లుచేయలేదు. ఇదంతాకేవలం తాను బొంబాయిలో ఉన్నట్లు బుజువుచేయుటకు ముందుగా జాగ్రత్తపడినట్లు బుజువగుచున్నది.

మదన్‌లాల్ 20 వ తేదీని ఢిల్లీలో ఉన్నట్లు, తానే గాంధి సమీపంలో గన్‌కాటన్ అచ్చును పేల్చినట్లు అంగీకరించుచున్నాడు. అయితే 20 వ తేదీనే బాడ్గేతో ఢిల్లీ కరణార్థులశిబిరంలో పరిచయమైనట్లు, అప్పుడే తనకు బాడ్గే ఈ పరికరాలనిచ్చినట్లు చెప్పుచున్నాడు. ధర నిశ్చయించకుండా, అపరిచితునికి బాడ్గే ఆయుధాలిచ్చినాడనుట విశ్వసించరానిది. గాంధీజీకి తన వాదము వినిపించుటకు ప్రదర్శనము చేసినచో వీలగునుగాని బాంబుపేల్చి వినిపించదలచినాడనుట అసంభవం.

శంకర కిష్టయ్య జనవరి 19, 20 వ తేదీలలో ఢిల్లీలోఉన్నట్లు అంగీకరించుచున్నాడు. ఇతర నిందితులను ఢిల్లీలో కలుసుకొన్నట్లు చెప్పుచున్నాడు. బిర్లాభవనానికి వెళ్లినట్లుకూడా అంగీకరించుచున్నాడు. కాని బిర్లాభవనానికి ఎందుకు వెళ్లుచున్నారో తనకు బాడ్గే చెప్పలేదని చెప్పుచున్నాడు. ఈ ఒక్కమాట తప్ప మిగతా భాగమునంతనూ అంగీకరించుచున్నాడు.

గోవాల్‌కర్, గాడ్సే జనవరి 19, 20 తేదీలలో ఢిల్లీలో లేనట్లు, లోనగ్రామములో ఉన్నట్లు చెప్పుచున్నాడు. అయితే తాను గ్రామంలో ఉన్నట్లు నిరూపించుటకు ఎట్టి సాక్ష్యము లేలేదు. ప్రాసిక్యూషన్ వాదంమాత్రం అతడు ఢిల్లీలోనే ఉన్నట్లు నిరూపించుచున్నది.

సావర్కార్‌పై కేసు

సావర్కార్‌పై కేసును సంగ్రహముగా చెప్పుచూ దఫ్తరీగారు సావర్కార్‌గారి పూర్వ రాజకీయ చర్యలను వివరించిరి. జనవరి 14 వ తేదీ సాయంకాలం గాడ్సే ఆప్టేలు సావర్కార్ సదనానికి వెళ్లినట్లు తరువాత బాడ్గేతోసహా ఇద్దరూ ఒక పంచి నిండా క్రేలుడు పదార్థములను తీసుకొని సావర్కార్‌ను చూచినట్లు ప్రాసిక్యూషన్ సాక్ష్యం నిరూపించుచున్నది. ఆహ్మదాబాద్‌లో మదన్‌లాల్ చర్యలను పరిశీలించుచూ మదన్‌లాల్ పిపుతట్టినట్లు పోలీసులకు చెప్పినట్లు చెప్పినారు. గాంధీజీ, సెప్రూ, సుహ్రావర్దీలను అంతమొందించవలెనని సావర్కార్ నిశ్చయించినట్లు, ఈ కార్యమును సావర్కార్ తనకొప్పగించినట్లు, బాడ్గే మొదలగువారితో ఆప్టే చెప్పినట్లు సాక్ష్యమున్నది. సావర్కార్ అంతిమ కార్యంచేసుకొనవలెనని గాడ్సే చెప్పినట్లు. గాడ్సే, ఆప్టేలు సావర్కార్‌తో ఆఖరి ప్రత్యుత్తరాలు జరిపినట్లు నిరూపించుటకు అనేక ఉత్తరాలున్నవి. జనవరి 17 వ తేదీని గాడ్సే, ఆప్టే, బాడ్గేలను కార్యక్షేత్రమందు హింసించి రావలెనని సావర్కార్ ఆశీర్వదించినట్లు సాక్ష్యమున్నది. గాంధీజీకి నమస్కారాలు నిండినవని సావర్కార్ జోస్యము చెప్పినట్లు ఆప్టే టాక్సీలో తన మిత్రులతో చెప్పినాడు. ఢిల్లీ హిందూమహాసభ భవనం నుంచి బొంబాయిలో సావర్కార్‌కు ట్రంక్ కాలిఫోన్ పిలుపువచ్చినట్లు సాక్ష్యములోనున్నది. సావర్కార్ తనతో ఏమి చెప్పెనో ఆప్టే తిరిగి బాడ్గే చెప్పిన మాటలను బాడ్గే బహిరంగపరిచినచో, దానిని సాక్ష్యముగా అంగీకరించవచ్చునని, అక్షేపణలేదని దఫ్తరీ చెప్పిరి.

డా॥ పర్చూరే గ్వాలియర్ మేజస్ట్రేటు సమక్షంలో ఇచ్చిన స్టేట్‌మెంటు అతనిపై నేరమును బుజువుచేయుచున్నది. కాని మనః స్ఫూర్తిగా తాను స్టేటుమెంటు ఇచ్చలేదని, దీనిని సాక్ష్యముగా తీసుకొనరాదని పర్చూరే చెప్పుచున్నాడు. కాని స్టేట్‌మెంట్ ఇచ్చుటకుముందు అన్ని జాగ్రత్తలూ తీసుకొనబడినట్లు గ్వాలియర్ మేజస్ట్రేటు చెప్పుచున్నాడు.

గ్వాలియర్ శాసనాలకు బద్ధుడైనతనను ఈన్యాయసంస్థానం విచారించుట అక్రమమని పర్చూరే వాదించుచున్నాడు. కాని భారత స్వాతంత్ర్య శాసనము ననుసరించి గ్వాలియర్ సంస్థానము భారత అధినివేశములో చేరినందున సంస్థానవాసులకు ఈ శాసనము లనువర్తించును. ఇదిగాక డా॥ పర్చూరే తండ్రి బ్రిటిష్ ఇండియా వాస్తవ్యుడు, అందుకల్ల డా॥ పర్చూరే బ్రిటిష్ ఇండియా శాసనములకు బద్ధుడేనని దఫ్తరీ చెప్పిరి. దఫ్తరీగారివాద మింక ముగియలేదు. న్యాయస్థానము రేపటికి వాయిదా వేయబడింది.



Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, No 7, Thambu Chetty St., G. T. Madras.